సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
మంగళవారం • 5 ఫిబ్రవరి 2019 । సంపుటి : 21 సంచిక : 192 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad


విశాఖ విమానాశ్రయంలో ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ, కళ్యాణ్మయి సంయుక్త ఆధ్వర్యంలో పాల్గొన్న ప్రముఖ యాంకర్ సుమ కనకాల. ఈ సందర్భంగా క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.
-న్యూస్‌లీడర్, విశాఖపట్నం

గుజరాత్ లయన్ x బెంగాల్ టైగర్

స్టేట్ ఫైట్





(ప్రత్యేక ప్రతినిధి)

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వానికి – కేంద్ర ప్రభుత్వానికి మధ్య విబేధాలు తారాస్థాయికి చేరింది. రాజ్యాంగ సంక్షోభం దిశగా ఆ రాష్ట్రంలో పరిస్థితులు మారుతున్నాయి. ఈ దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించే విధానానికి క్రమంగా తెరపడుతోందా. కేంద్రం, రాష్ట్రం మధ్యన ఉండాల్సిన సత్సంబంధం, సమాఖ్య స్ఫూర్తి మృగ్యమవుతున్నాయా. శత్రు దేశాల కంటే ఘోరంగా వేరు వేరు పార్టీలకు చెందిన ప్రధాని, ముఖ్య మంత్రులు యుద్ధాలు చేసుకుంటూ రోడ్డున పడుతున్నారా. నిన్నటికి నిన్న సీబీఐని మా రాష్ట్రంలో అడుగుపెట్టనివ్వమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో తెస్తే, సీబీఐ అధికారులను అదుపులోకి తీసుకుని బెంగాల్ ప్రభుత్వం పెను సవాల్ విసిరింది. ఇది చాలదన్నట్లుగా ఏకంగా ఓ పోలీస్ కమిషనర్‌పై సీబీఐ విచారణను అడ్డుకుంటూ రాజ్యాంగబద్ధ మైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి మమతాబెనర్జీ దీక్షలు చేపట్టారు. దానికి మద్దతుగా మిగిలిన రాష్ట్రాల నాయకులూ సై అంటున్నారు. అంటే ఇది కేంద్ర రాష్ట్ర పాలకుల మధ్య సమరమా, రాజ్యాంగ వ్యవస్థల మధ్య యుద్ధమా, రాజకీయ ఆధిపత్యమా అన్నది తేలకుండా ఉంది. మొత్తంగా చూసుకుంటే ఈ మూడు కలగలిసిపోయిన విచిత్ర వాతావరణం కూడా ఉంది. సీబీఐ వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థను అడ్డుకోవడం అంటే ఒక దేశంలో మరో దేశం ఉందని భావించాలా, నిజానికి ఐపీఎస్ అధికారి సైతం కేంద్ర పరిధిలోకే వస్తారు. అటువంటపుడు ఆయన మీద వచ్చిన ఆరోపణలకు చర్యలు తీసుకునేందుకు అదే కేంద్ర ప్రభుత్వ సంస్థ సీబీఐ వస్తే స్థానిక ప్రభుత్వాధినేత మమతకు అంత ఉలుకెందుకు. ఆమె ఎందుకిలా భీతిల్లి పోతున్నారు. శారదా చిట్ ఫండ్స్ కుంభ కోణం వెనక తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఉన్నారని వస్తున్న ఆరోపణలు ఈ విధంగా మమత నిజం చేస్తున్నారా. తన తప్పు లేకపోతే ఆమె ఓ అధికారిపైన సీబీఐ విచారణకు వెళ్తూంటేనే ఎందుకింత కంగారు పడాల్సివస్తోంది. నిజానికి శారదా చిట్‌ఫండ్స్ కుంభకోణం అన్నది ఈనాటిది కాదు, మోదీ సర్కార్ నమోదు చేసిన కేసులు కానే కావు. అవి ఏళ్ల నాటి కేసులు. దాని

మిగతా 2లో

సీబిఐ పిటిషన్‌పై సుప్రీం విచారణ

శారదా కుంభకోణం దర్యాప్తు నేపథ్యంలో కోల్‌కతాలో నిన్న రాత్రి నుంచి అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. దర్యాప్తులో భాగంగా కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు ఆయన నివాసానికి వెళ్లగా.. వారిని పోలీసులు అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో తాజా పరిణామాలను సీబీఐ అధికారులు సుప్రీంకోర్టు ద ృష్టికి తీసుకొచ్చారు. దర్యాప్తునకు సహకరించేలా సీపీ రాజీవ్ కుమార్‌ను ఆదే శించాలని కోరుతూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబం ధించి రాజీవ్‌కుమార్‌కు పలుమార్లు సమన్లు జారీ చేశామని సీబీఐ తమ

మిగతా 2లో

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు

పశ్చిమ బెంగాల్‌లో కేంద్రం చర్య దుర్మార్గమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. రాష్ట్రాల్ని తమ నియంత్రణలో ఉంచుకోవాలనే కేంద్రం తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. ఫెడరల్ స్ఫూర్తికి ఇది విరుద్ధమని.. దీనిపై అంతా ఐక్యంగా పోరాడుతామని స్పష్టంచేశారు. పార్టీ నేతలతో చంద్రబాబు ఈ ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సహకార సమాఖ్య వ్యవస్థ అన్న మోదీ ఇప్పుడు రాష్ట్రాల హక్కులు కాలరాస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. భాజపాకి లొంగిపోయిన వారిపై కేసులు ఎత్తివేస్తున్నారు.. భాజపాని ఎదిరిస్తే పాతకేసులు బయటకు తీస్తున్నారన్నారు. మొన్న అఖిలేశ్, మాయావతిని

మిగతా 2లో

పార్లమెంట్‌లో రగడ

కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య కొనసాగుతున్న హైడ్రామా ఇవాళ పార్లమెంటుకు చేరింది. ఉభయ సభలు ప్రారంభం కాగానే కేంద్రం వైఖరిపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాజ్యసభలో టీఎంసీ సభ్యులు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ సభాకార్యక్రమాలను అడ్డుకోవడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. సీబీఐ దుర్వినియోగంపై చర్చ చేపట్టాలంటూ టీఎంసీ పట్టుపట్టింది. దీంతో సభ ప్రారంభమైన కొద్ది నిమిషాలకే మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేస్తున్నట్టు రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రకటించారు. లోక్‌సభలోనూ

మిగతా 2లో

ఏపీలో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారు



7లో

చెక్కు పోస్టు డేటెడ్.. బాబు ఔట్ డేటెడ్



హైదరాబాద్: రుణమాఫీ పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మహిళలను మోసం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్‌కే రోజా విమర్శిం చారు. ఎన్నికలు సమీపిస్తున్నం దున పసుపు–కుంకుమ పేరుతో మరోసారి మోసానికి దిగారని మండిపడ్డారు. మహిళల తాళిబొట్టులు

మిగతా 2లో

అవినీతి బాబును గద్దె దించండి

ఏపీ ప్రజలకు అమిత్ షా పిలుపు... బీజేపీ తలుపులు మూసేశామని వ్యాఖ్య



విజయనగరం, న్యూస్‌లీడర్ : అవకాశవాదానికి నిలువెత్తు రూపమైన చంద్రబాబును మళ్లీ ఏపీలో అధికారంలోకి రానీయవద్దని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రజలకు పిలుపు ఇచ్చారు. విజయనగరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బిజెపి లక్ష్యం అనే కార్యక్రమానికి బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా సోమవారం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా, విజయనగరం విశాఖపట్నం పాడేరు అనకాపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్న శక్తి కేంద్రాల్లో ఉన్న కార్యకర్తలు ఉద్దేశించి అమిత్‌షా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు పాలనంతా అవినీతి, అవకతవకల మయమని విమర్శించారు. బాబు రాజకీయ అవకాశవాదం ఏ స్థాయిలో ఉంటుందంటే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడమే అందుకు ఉదాహరణ అని అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా టిడిపి ఆవిర్భవించింది, అటువంటి పార్టీతో టీడీపీని కలిపిన పాపం అచ్చంగా చంద్రబాబుదేనని ఆయన పేర్కొన్నారు. . చంద్రబాబు అధికారం కోల్పోయి పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉండి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని భావించి మరలా ఎన్డీయేతో జతకట్టారని ఆయన గతాన్ని గుర్తు చేశారు. నాలుగేళ్ళ తరువాత ఏపార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ ఏర్పడిందో ఆ పార్టీ తోనే జత కట్టే పరిస్థితికి చంద్రబాబు వచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. 2019లో ఎన్డీయే మళ్లీ లుస్తుంది. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆయన స్పష్టంచేశారు. మోడీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ఎన్డీయేలోకి వచ్చేందుకు ప్రయత్నం చేయడం ఖాయమని, అయితే, ఆయన్ని మరోసారి ఎన్డీయేలోకి రానివ్వమని అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఆయనకు తలుపులు పూర్తిగా మూసేసిందని కూడా చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా, ఏపీకి బీజేపీ ఎంతో సాయం చేసిందని, అభివృద్ధి కూడా చేస్తోందని ఆయన వివరించారు. ఏపీలో 20 కి పైగా విద్యా సంస్థలను, అనేక ఇతర సంస్థలను కేంద్రం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. ఈ విషయంలో ఏపీకి అన్యాయం చేసినట్లుగా చంద్రబాబు రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాగా, వచ్చే ఎన్నికలలో ఎలా వ్యవహరించాలన్న దానిపై పార్టీ కార్యకర్తలకు అమిత్ షా దిశానిర్దేశం చేశారు.

ఇక శుక్లా శకం

సీబీఐ కొత్త డైరెక్టర్‌గా బాధ్యతల స్వీకరణ



న్యూఢిల్లీ : సిబిఐ కొత్త డైరెక్టర్‌గా 1983 బ్యాచ్ ఐపిఎస్ అధికారి రిషి కుమార్ శుక్లా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యప్రదేశ్ డిజిపిగా పని చేస్తున్న శుక్లాను ప్రధాని నరేంద్ర మోడీ నేత ృత్వంలోని సెలక్షన్ కమిటీ సిబిఐ డైరెక్టర్గా ఎంపిక చేసిన విషయం విదితమే. అయితే ఆయన ముందు ఓ సవాల్ నిలిచి ఉంది. కోల్‌కతా పోలీసు కమిషనర్‌ను ప్రశ్నించేందుకు వెళ్లిన సీబీఐ అధికారులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివాదాన్ని కొత్త డైరక్టర్ రిషికుమార్ ఎలా పరిష్కరిస్తారన్నదే ఇప్పుడు ఆసక్తిగా మారింది. సీబీఐకి కొత్త డైరెక్టర్‌ను వెంటనే నియమించాలని, ఇంతటి కీలక పోస్టులో రెగ్యులర్ డైరెక్టర్‌ను ఎందుకు నియమించలేదని కేంద్రాన్ని గత శుక్రవారం సుప్రీంకోర్టు నిలదీసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అదే రోజు రాత్రి ప్రధాని నరేంద్రమోదీ నేత ృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ రెండోసారి అత్యవసరంగా సమావేశమైంది. సీబీఐ నూతన డైరెక్టర్‌గా ఎంపికైన రిషి కుమార్ శుక్లా... మధ్యప్రదేశ్ క్యాడర్ నుంచి ఈ పదవికి ఎంపికైన తొలి ఐపీఎస్ అధికారి. 58 ఏండ్ల శుక్లా 1983వ బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆయన స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్. ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. మధ్యప్రదేశ్ డీజీపీగా సుమారు రెండున్నర సంవత్సరాలు పనిచేశారు. లైంగిక దాడి ఘటనలపై వేగవంతంగా విచారణకు ఆదేశించేవారని ఆయనకు పేరుంది. దీంతో ఆ రాష్ట్రంలో అలాంటి నేరాలు గణనీయ స్థాయిలో తగ్గాయని అధికారులు తెలిపారు.

జగమే మాయ!



భీమిలీ తీరానికి మహోదయం

భక్తులతో కిక్కిరిసిన సాగర తీరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భీమిలి సాగరతీరం భక్తులతో సోమవారం కిటకిటలాడింది. మూడేళ్ల తర్వాత మహోదయ పుణ్యగడియాలు రావడంతో భీమిలి సాగర తీరానికి భక్తులు పోటెత్తారు. ఉదయం ఆరు గంటల నుంచి భక్తులు సాగర తీరంలోని గొస్తనీ సాగర సంగమం వద్ద మహోదయ పుణ్యస్నానాలు ఆచరించారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పుణ్యగడియలు ఉండడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కాగా,.భక్తుల కోసం అధికారులు ప్రత్యేక స్నాన ఘాట్లు, స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశారు. మహోదయం వేళ పుణ్య స్నానాలు ఆచరించి పితృదేవతలకు పింద ప్రదానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. అదే విధంగా, ఈ ఘడియలలో సముద్ర స్నానం గంగానదిలో మునకేసినంత పుణ్యమని కూడా భావిస్తారు. గోస్తనీ నదీ,సాగరం సంగమించే ప్రాంతంలో పుణ్య స్నానాలు చేయడం కోసం ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి కూడా భీమిలీతీరానికి ఉదయం నుంచే వెల్లువలా భక్తులు తరలివచ్చారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | మంగళవారం 5-2-2019



పెదవాల్తేరు ఈఎన్‌టీ ఆస్పత్రిలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు.



విశాఖ జిల్లా ఆటో కార్మికుల సంఘం ఆధ్వర్యంలో అల్లిపురంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం ఆటోడ్రైవర్ల సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పెట్రోల్, డీజల్ ధరలను జీఎస్టీ పరిధిలో తీసుకురావాలని, కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిన థర్డ్ పార్టీ ఇన్స్యూరెన్స్‌ను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమానికి బోర్డును ఏర్పాటు చేయాలని, తదితర సమస్యలపై చర్చించి అవగాహన కల్పించారు.

సీబీఐ పిటిషన్‌పై సుప్రీం విచారణ

(మొదటిపేజీ తరువాయి)

పిటిషన్‌లో పేర్కొంది. అయితే వాటికి ఆయన స్పందించలేదు సరి కదా.. సాక్ష్యాలను నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారని సీబీఐ ఆరోపించింది. రాజీవ్‌కుమార్‌ను ప్రశ్నించేందుకు వెళ్లిన సీబీఐ అధికారులను అక్కడి పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారని పేర్కొంది. సీపీ వెంటనే లొంగిపోయేలా ఆదేశించాలని కోరింది. సీబీఐ తరఫున సొలిసిటర్ జెనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ పిటిషన్‌పై నేడు అత్యవసర విచారణ చేపట్టాలని తుషార్ కోర్టుకు విన్నవించారు. అయితే ఇందుకు న్యాయస్థానం నిరాకరించింది. రాజీవ్ కుమార్‌పై ఆరోపణలకు సంబంధించి ప్రస్తుతం ఎలాంటి రుజువులు లేనందున ఈ కేసును మంగళవారం విచారిస్తామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది.

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

లక్ష్యంగా చేసుకున్నారని.. ఇప్పుడు మమతా బెనర్జీపై కక్ష సాధింపునకు దిగారని చంద్రబాబు నిప్పులు చెరిగారు. ప్రతిపక్ష నేతలందరిపై కేసులు పెట్టి భాజపా ఆనందపడుతోందని విమర్శించారు. దేశస్థాయిలో ఉద్యమానికి యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నమని.. అన్నిపార్టీలను సమన్వయం చేస్తూ జాతీయపార్టీల నేతలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ రోజు దిల్లీ పర్యటనలో కూడా దీనిపైనే చర్చిస్తామని ముఖ్యమంత్రి నేతలకు వివరించారు. తిత్లీ తుపాను బీభత్సం సృష్టిస్తే భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా రాలేదు కానీ.. 4 నెలల తర్వాత ఇప్పుడు వచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. అమిత్ షా పలాస పర్యటన రాజకీయ స్వార్థం కోసమేనని.. 'ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారు' అంటూ సూటిగా ప్రశ్నించారు. ప్రజల నిరసనల తీవ్రతను మోది, షా లు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

పార్లమెంట్‌లో రగడ

(మొదటిపేజీ తరువాయి)

సీబీఐ వ్యవహారంపై గందరగోళం రేగింది. సంతాప తీర్మానాల అనంతరం సుప్రియా సూలే ఎన్‌ఎస్‌ఎస్‌వో గణాంకాలపై లోక్‌సభలో లేవనెత్తారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సీబీఐని దుర్వినియోగం చేస్తున్నదంటూ టీఎంపీ ఎంపీలు నిరసన చేపట్టారు. ఈ వ్యవహారంపై చర్చ చేపట్టాలంటూ నినాదాలు చేశారు. దీంతో లోక్‌సభ సైతం 12 గంటల వరకు వాయిదా పడింది.


చెక్కు పోస్టు డేటెడ్..
బాబు ఔట్ డేటెడ్

(మొదటిపేజీ తరువాయి)

తెంపే విధంగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, మహిళల ద్రోహి చంద్రబాబు అని త్రీవస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం రోజా మీడియాతో మాట్లాడుతూ.. డ్వాక్రా రుణాలు మాఫీ చేసి ఉంటే రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల ఆత్మహత్యలు ఉండేవికావని అన్నారు. పోస్ట్ డేటెడ్ చెక్కులతో ఔట్ డేటెడ్ సీఎం కొత్త నాటకాలకు తెరలేపారని రోజా ఆరోపించారు. టీడీపీ అరాచకాలను తట్టుకోలేని మహిళలు.. మంత్రి పరిటాల సునీతపై చెప్పులు, చీపుర్లతో తిరుగుబాటు చేశారని గుర్తుచేశారు. మహిళలకు న్యాయం చేయలేని సునీత.. వైఎస్ జగన్‌ను విమర్శించడం తగదని హితవుపలికారు. డ్వాక్రా రుణాలను మాఫీ చేయగల సత్తా మీకు ఉందా ఉందా సవాలు చేశారు. తనకు మరోసారి ఓటు వెయ్యాలని చంద్రబాబు అడుగుతున్నారనీ, ప్రజలకు ఏం చేశారని ఓటు వెయ్యాలని ఆమె ప్రశ్నించారు. నరకాసుర పాలన చేస్తున్న చంద్రబాబు పాలనకు చరమగీతం పాడాలని రోజా పిలుపునిచ్చారు. వైస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే నవరత్నాలు అమలుచేసి తీరుతామని ఆమె హామీ ఇచ్చారు. చిత్తూరు లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై టీడీపీ నేతల దాడిని రోజా ఖండించారు.

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబంలో విషాదం

నెల్లూరు: గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తల్లి శకుంతలమ్మ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఈ విషయం తెలియగానే ఎస్పీబీ వెంటనే భారత్‌కు బయలుదేరారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు ఎస్పీ



బాలసుబ్రహ్మణ్యం కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయన తల్లి శకుంతలమ్మ(89) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె సోమవారం ఉదయం నెల్లూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. సంగీత కచేరీ నిమిత్తం ఆయన అక్కడికి వెళ్లారు. అయితే తల్లి మరణవార్త తెలియగానే ఎస్పీబీ హుటాహుటిన స్వస్థలానికి బయలుదేరారు. ఈ రోజు సాయంత్రానికి ఆయన ఇంటికి చేరుకుంటారని బంధువులు చెబుతున్నారు. శకుంతలమ్మ అంత్యక్రియలు మంగళవారం నెల్లూరులో నిర్వహించనున్నారు. ఎస్పీబీ తల్లి మరణం పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే శారద కుంభకోణంపై విచారణ: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ: కోల్‌కతాలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు రాజ్యాంగ విరుద్ధమని కేంద్రహోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ అంశంపై సోమవారం పార్లెమెంట్‌లో ఆయన మాట్లాడుతూ గొలుసుకట్టు విధానాల ద్వారా ప్రజాధనం దోచుకున్నారని ఆరోపించారు. జరిగిన కుంభకోణాలపై విచారణ జరుగుతోందని, విచారణ కోసం వెళ్లిన సీబీఐ అధికారులను.. బెంగాల్ పోలీసులు బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే శారద కుంభకోణంపై విచారణ జరుగుతోందని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ పోలీసు కమిషనర్‌కు చాలాసార్లు సమన్లు అందించినా విచారణకు సహకరించలేదని రాజనాథ్ అన్నారు. కుంభకోణాల విచారణ నిష్పక్షపాతంగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల మధ్య విభేదాలు సమాఖ్య స్ఫూర్తికి ప్రమాదమన్నారు. కోల్‌కతాలో పరిణామాలను చక్కదిద్దేందుకు గవర్నర్ చర్యలు చేపట్టారని, పరిస్థితులను చక్కదిద్దేలా చర్యలు చేపట్టాలని సీఎస్, డీజీపీలను గవర్నర్ ఆదేశించారని రాజనాథ్ తెలిపారు.

ప్రస్తుత ద్రవ్య లోటు 3.2 శాతం : కేంద్రం

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేటప్పటికి ద్రవ్య లోటు 3.2 శాతం ఉంటుందని కేంద్రం తెలిపింది. అదే లోటు 2019-20 కి 3.1 శాతం ఉండొచ్చని ప్రభుత్వం అంచనా వేస్తోందగా.. జిడిపి వృద్ధి సాధిస్తోందని కేంద్ర గణాంకాల శాఖ పేర్కొంది. బడ్జెట్లో రూ.210 లక్షల కోట్లు అంచనా వేస్తూ.. 11.5 శాతం వృద్ధి సాధిస్తామని కేంద్రం చెబుతోంది. దీనికి రూ.225 లక్షల కోట్లు అవసరమవుతాయని ఆర్థిక శాఖ సెక్రటరీ ఎస్‌సి గార్గ్ పేర్కొన్నారు.

చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగిపై ఎఫ్ఐఆర్ నమోదు

అంత్‌ఘర్ టేప్ కుంభకోణం కేసులో రమణ్‌సింగ్ అల్లుడు కూడా

రాయ్‌పూర్ : అంత్‌ఘర్ టేప్ కుంభకోణం కేసులో చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి, ఆయన కుమారుడు అమిత్ జోగి, బిజెపి నేత రాజేష్ మునత్, మాజీ మంత్రి మౌంతురం పవార్, మాజీ ముఖ్యమత్రి రమణ్ సింగ్ అల్లుడు పునీత్ గుప్తాపై సోమవారం ఎఫ్ఐఆర్ సోమవారం నమోదైంది. 2014 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఫిక్సింగ్‌పై అజిత్ జోగి, ఆయన కుమారుడు మధ్య జరిగిన సంభాషణలే ఆడియో టేపుల రూపంలో బయటపడ్డాయి. వీరితో పాటు మరి కొంత మంది నాయకులు కూడా ఫిక్సింగ్‌లో పాలుపంచుకున్నట్లు వార్తలు వచ్చాయి. కాంగ్రెస్ నేత కిరణ్మయి నాయక్ ఇచ్చిన ఫిర్యాదుతో ఐపిసి సెక్షన్‌లోని 406, 420ల కింద పాండ్రీ పోలీసులు కేసు నమోదు చేశారు.

యువత నూతన అవిష్కరణలకు నాంది పలకాలి

జాతీయ రీసెర్చ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం

విశాఖపట్నం, న్యూస్ లీడర్: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాలకు వెంపర్లాడకుండా నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించి వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఎదగాలని జాతీయ రీసెర్చ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ హెచ్. పురుషోత్తం పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని ఒక హోటల్‌లో 'సోచ్ ఇన్నోవేషన్ వ్యాలీ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందని, దీన్ని అందిపుచ్చుకొని స్టార్టప్ కంపెనీలు నెలకొల్పి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయి ఎదగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ ద్వారా స్టార్టప్ కంపెనీలకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు నేషన్‌హ్యాకదాన్ ద్వారా తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించిన వివిధ స్టార్టప్స్ కాలేజ్ టీమ్ విజేతలకు ఈ వేదికపై క్యాష్‌ప్రైజ్‌లు అందించారు. విశాఖలో ఈనెల 2 3 తేదీల్లో జరిగిన వ్యాకథాన్‌లో వివిధరాష్ట్రాలనుంచి 38 టీమ్స్‌లు పాల్గొన్నాయి.



వాటిలో 14 టీమ్స్ వాటర్‌సప్లై, 12టీమ్స్ అగ్రికల్చర్, మరో 12 టీమ్‌లు సైబర్ సెక్యూరిటీ పైన పోటీపడ్డాయి.

ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈఓ విన్ని పాట్రో తదిత రులు ఈ కార్యక్రమం డిసిఎఫ్ వెంచర్స్ సహకారంతో 30 గంటల పాటు పలు ముఖ్యమైన సమస్యలైన అగ్రికల్చర్, సైబర్‌సెక్యూరిటీ వాటర్ సప్లై వంటి వాటిపైన ప్రసంగించారు. ఈ 38 టీమ్స్‌లు తమ అరుదైన ఆలోచనలను జూరి, మెంటర్స్ ముందు విపిటి రూపంలో ప్రదర్శించారు.

7 అగ్రికల్చర్, 7 సైబర్ సెక్యూరిటీ, 7 వాటర్‌సప్లై చేసిన వాటని షార్ట్ లిస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో సోచ్ ప్రతినిధులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

జయరాం హత్య కేసు.. టీవీ యాంకర్‌ను ఎరగా!

పారిశ్రామిక వేత్త చిగురుపాటి జయరాం హత్య కేసు సవ్యంగా సాగుతున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ హత్య కేసు విచారణలో బయటివారి ఇన్ వాల్వ్ మెంట్లు చాలానే కనిపిస్తున్నాయి. జయరాం అనే ఆ వ్యక్తిని హత్య చేశారు, ఒకరోజు తర్వాత దాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగింది. పోస్టుమార్టం రిపోర్టులో అసలు విషయం తేలింది. ఎవరు హత్య చేశారు? అనే అంశాన్ని తేల్చడానికి తమకు రెండు రోజుల సమయం చాలని మొదట పోలీసులు ప్రకటించారు. ఆ మేరకు వారి విచారణ అయితే వేగవంతంగా సాగినట్టుగా తెలుస్తోంది.

కానీ.. చాలామంది ఈ విషయంలోకి చొరబడినట్టుగా తెలుస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితులను రక్షించడానికి బయటివాళ్లు ప్రయత్నిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఈ కేసులో జయరాం మేనకోడలు శిఖా చౌదరి పాత్ర ఉందని మొదటి నుంచి వార్తలు వచ్చాయి. ఆమెతో జయరాంకు అక్రమ సంబంధం ఉందని విచారణలో తేలిందట. ఆ విషయాన్ని ఆమె కూడా అంగీకరించిందట. అయితే ఆమె వేరే తరహాలో చెప్పిందని తెలుస్తోంది. తనను, తన సోదరిని జయరాం లైంగికంగా వేధించే వాడని ఆమె పోలీసులకు వివరించినట్టుగా సమాచారం.

ఈ శిఖా చౌదరికి ఇప్పటికే రెండు పెళ్లిళ్లు అయినట్టుగా తెలుస్తోంది. రెండో భర్త నుంచి ఈమె విడాకులు కోర్టులో పెండింగ్ లో ఉన్నాయట. ఇక రాకేష్ రెడ్డి అనే అతడు ఈమె ప్రియుడిగా తెలుస్తోంది. అయితే హత్య జరిగిన రోజు ఈమె శ్రీకాంత్ అనే వ్యక్తితో వికారాబాద్ కు లాంగ్ డ్రైవ్ వెళ్లిందట. ఈ విషయాలను ఈమె పోలీసులకు వివరించినట్టుగా తెలుస్తోంది. తనకు ఈ హత్యతో ఎలాంటి సంబంధం లేదని ఆమె అంటోంది. అయితే శిఖా చౌదరికి సంబంధించిన కొన్ని ఆస్తి డాక్యుమెంట్లు జయరాం వద్దనే ఉన్నాయని, వాటి కోసమే తను హత్య జరిగిన రోజు ఆయన ఇంటి వద్దకు వెళ్లినట్టుగా ఆమె చెప్పిందట. ఇక రాకేష్ రెడ్డే ఈ హత్య చేశాడు.. శిఖా చౌదరి దీనివెనుక ఉంది.. అనేది పోలీసులు అనుమానిస్తున్న విషయం. సదరు రాకేష్ రెడ్డి ఎవరు? అంటే... ఇతడికి పెద్ద పెద్ద వాళ్లతో పరిచయాలు ఉన్నాయని, ఏపీ ప్రభుత్వంలో పలుకుబడి ఉందని తెలుస్తోంది.

ఏపీ మంత్రి లోకేష్ కు సన్నిహితుడు అయిన అభీష్టకు ఇతడు సన్నిహితుడని.. రాకేష్ రెడ్డి తిరుమలకు ఫోన్ చేసినా.. వీఐపీ దర్శనం లభించేంత పట్టుందని అంటున్నారు. ఆ విశ్వాసంతోనే ఇతడు జయరాంను హత్య చేసి.. పోలీసులను మేనేజ్ చేయవచ్చని అనుకున్నాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే జయరాంను హత్య చేయాల్సిన అవసరం రాకేష్ కు ఏంటి? అనే విషయం గురించి పూర్తి వివరాలు బయటకు రావడంలేదు. బయటకు వచ్చిన వివరాలు నమ్మశక్యంగా లేవు. ఇక ఈ కేసులో శిఖా చౌదరిని కాపాడటానికి 'కబాలి' సినిమా తెలుగు నిర్మాత రంగంలోకి దిగినట్టుగా తెలుస్తోంది. శిఖా చౌదరి చాలా మంచి అమ్మాయని ఆయన సర్టిఫికెట్ ఇస్తున్నాడట. ఇక హత్య జరిగిన రోజు ఒక టీవీ యాంకర్ ను జయరాం కోసం ఏర్పాటు చేశాడట రాకేష్. ఈ విషయాన్ని ఆయన పోలీసులకు వివరించాడట. ఇదంతా వింటుంటే.. ఇదొక రొమాంటిక్ క్రైమ్ కథ లాగుంది. ఈ కేసులో పోలీసుల విచారణ కూడా సవ్యంగా సాగడం లేదనే అభిప్రాయాలే వినిపిస్తున్నాయి. చివరకు ఇదెలా తేలుతుందో!

స్టేట్ ఫైట్

(మొదటిపేజీ తరువాయి)

మీద సీబీఐ విచారణ జరుపుతోంది. తప్పు లేనపుడు పూర్తిగా సీబీఐకి సహకరించాల్సిన ముఖ్యమంత్రి మమత ఇలా చిందులేయడం వెనక కారణాలు ఏంటి. శారదా చిట్ ఫండ్ కుంభకోణంలో కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను సీబీఐ విచారణ చేసేందుకు ఆదివారం అక్కడికి వెళ్లగా ఆ రాష్ట్రపోలీసులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. శారదా చిట్‌ఫండ్ స్కామునకు సంబంధించి రాజీవ్ కుమార్ నేతృత్వంలోనే విచారణ జరిగింది. అయితే కొన్ని కీలక పత్రాలు అదృశ్యం అవడంతో రాజీవ్‌కుమార్‌ను ప్రశ్నించాలని సీబీఐ భావించింది. ఈ క్రమంలోనే తమ ముందు విచారణకు హాజరుకావాల్సిందిగా సీబీఐ నోటీసులు పంపింది. అయితే విచారణకు రాజీవ్ కుమార్ హాజరుకాకపోవడంతో సీబీఐ ఆయన్ను విచారణ చేసేందుకు వెళ్లింది. శారదా కుంభకోణంలో కోల్ కతా నగర పోలీస్ కమిషనర్ ను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు ఆయన ఇంటికే వెళ్లిన నేపథ్యంలో.. అక్కడి పోలీసులు వారిని అడ్డుకోవటమే కాదు.. వారిని జీపులో పడేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లిన అనూహ్య పరిణామం చోటు చేసుకుంది.. కొందరు అధికారులను షేక్ స్పియర్ సరాని పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్ కతాలోని రాజీవ్ నివాసానికి వెళ్లారు. అంతేకాదు ఏకంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే రాజీవ్ కుమార్‌కు మద్దతుగా నిలిచారు. మమతతో పాటు పలువురు రాజీవ్ నివాసంలో సమావేశమైనట్లు తెలిసింది. కోల్ కతాలోని సీబీఐ రీజియనల్ ఆఫీస్ ముందు కోల్‌కతా పోలీసులను మోహరించారు. విధుల పట్ల రాజీవ్ నిర్లక్ష్యం వహించారన్న సీబీఐ ఆరోపణలను కోల్ కతా పోలీసులు ఖండించారు. సీబీఐ చర్యను తప్పుబడుతూ ఆమె దీక్షకు దిగారు. సీబీఐను జాతీయభద్రత సలహాదారుడు అజిత్ దోవల్ నడిపిస్తున్నారనే ఘాటు వ్యాఖ్యలు మమతా చేశారు. అంతేకాదు కేంద్రానికి దమ్ముంటే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని మమతా దీదీ సవాల్ చేశారు. కోల్‌కతా మెట్రో ఛానెల్ వద్ద ఆదివారం రాత్రి నుంచి మమతా బెనర్జీ దీక్షలో కూర్చున్నారు. దీంతో పశ్చిమ బెంగాల్ రాష్ట్రవ్యాప్తంగా తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు. అటు బెంగాల్ ప్రభుత్వం విచారణకు సహకరించలేదని ఆరోపిస్తూ సుప్రీంకోర్టుకి వెళ్లనుంది సీబీఐ. ఇప్పటికే బెంగాల్ గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన సీబీఐ, రాష్ట్రంలో పరిస్థితులపై ఆయనకు ఫిర్యాదు చేయనుంది. మరోవైపు మోదీ సర్కారును గద్దె దించేందుకు విపక్షాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు మమతాబెనర్జీ. చంద్రబాబు, అఖిలేశ్ యాదవ్ , తేజస్వీ యాదవ్, ఒమర్ అబ్దుల్లా , అహ్మద్ పటేల్, ఎం.కె.స్టాలిన్ తదితర నేతలు తనతో ఫోన్లో మాట్లాడి సంఘీభావం ప్రకటించారని మమత తెలిపారు.

సీఎం హోదాలో దీక్షకు దిగిన మమత

కేంద్రం తీరును నిరసిస్తూ పశ్చిమ్ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ చేపట్టిన 'సత్యాగ్రహ' ధర్నా సోమవారం కూడా కొనసాగింది. శారదా కుంభకోణం కేసులో కోల్‌కతా పోలీసు కమిషనర్‌ను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు ఆదివారం సాయంత్రం ఆయన నివాసానికి వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ చర్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మమతా బెనర్జీ రాత్రికి రాత్రే దీక్షకు దిగారు. ఆదివారం రాత్రి ఆహారం తీసుకోడానికి నిరాకరించిన మమత రాత్రంతా మేల్కొనే ఉన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ దేశాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేంతవరకు ఈ సత్యాగ్రహాన్ని కొనసాగిస్తాను' అని ఉద్ఘాటించారు. అంతేకాదు శాసనసభ కార్యకలాపాలు తాను కూర్చొన్న చోటనే జరుగుతాయని మమతా బెనర్జీ ప్రకటించారు. పదమూడేళ్ల అనంతరం మమతా బెనర్జీ మరోసారి దీక్ష చేపట్టడం ఇదే తొలిసారి. అప్పట్లో వామపక్ష ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఆమె 26 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. అనంతరం మరోసారి దీక్ష చేపట్టిన దాఖలాలు లేవు. అయితే, ఆదివారం సాయంత్రం నుంచి సత్యాగ్రహ దీక్షలో కూర్చున్నారు. కేంద్రం కక్ష సాధింపు చర్యలకు నిరసనగా మెట్రో ఛానెల్ ఎదుట సీఎం దీక్ష చేస్తున్నారు. కాగా, పలువురు సీబీఐ అధికారుల్ని బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు ప్రచారం జరుగుతుండడం గమనార్హం. అయితే, సీబీఐ మాత్రం పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామనీ, సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు అన్ని అవకాశాల్నీ వినియోగించుకుంటామనీ చెబుతుండడం గమనార్హం. కాగా, ప్రజా సమస్యలపై దీక్షలు చేపట్టడం ఇంతవరకూ చూశాం, కానీ ఓ నేర పరిశోధనకు వచ్చిన రాజ్యాంగ సంస్థకు వ్యతిరేకంగా మమత దీక్షకు కూర్చుంటే తగుదునమ్మా అంటూ ఇతర రాజకీయ పక్షాలు కూడా మద్దతు ఇవ్వడం రాజకీయ రచ్చ తప్ప మరేం కాదు, అప్పట్లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌ను సీబీఐ అరెస్ట్ చేసినా, ఏపీలో కాంగ్రెస్ హయాంలో వైసీపీ నేత జగన్‌ను సీబీఐ పదహారు నెలల పాటు నిర్బంధించి విచారించినా పట్టని రాజకీయ నాయకులు ఇపుడు మాత్రం తరచూ ఉలిక్కిపడుతున్నారు. ఏపీలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేస్తే కేంద్రం కక్ష అంటూ చంద్రబాబు రంకెలు వేస్తూంటే, బెంగాల్‌లో మమత నాలుగాకులు ఎక్కువ చదివానని నిరూపించుకున్నారు. వీరంతా రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రమాణం చేసి ముఖ్యమంత్రులుగా వచ్చినవారు. మరి, వీరికే రాజ్యాంగ సంస్థల పట్ల నమ్మకం లేకపోతే రేపటి దేశం పరిస్థితి ఏం కానుందో.



సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ భాస్కర్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, జేసీ 2 సిరి.
- న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

బాబు మోసపూరిత వాగ్ధానాలు నమ్మొద్దు

తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వంశీ కృష్ణ



మాట్లాడుతున్న వంశీ కృష్ణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్‌గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేజిక్కించుకున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబానాయుడు ఎన్నికలు సమీపిస్తుండడంతో మరోసారి ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. జీవీఎంసీ మూడో వార్డు పరిధిలోని ఇందిరానగర్‌లో వంశీ కృష్ణ ఆధ్వర్యంలో " నిన్ను నమ్మంబాబు" కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి వంశీ మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజా సంక్షేమం కంటే అధికారంలోకి రావడమే ముఖ్యమని, అందుకే ప్రజలను మభ్యపెట్టి ఎలాగోలా ఓట్లు లాగడమే ఆయన నేర్చుకున్న విద్యని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వ వైఖరితో ప్రజలు విసిగిపోయారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి చరమగీతం పాడేందుకు సిద్దపడుతున్నా రన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్మో హన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అభ్యర్ధుల గెలుపునకు ప్రజలు సహక రించాలన్నారు. తూర్పు అసెంబ్లీ నియోజకవర్గంలో తాను రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్ధిగా బరిలో దిగుతున్నానని, ప్రజలు ఆశీర్వదించి తనకు ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాలని వంశీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కనకరాజు, ప్రసాద్, బొండా శ్రీను, వైద్యో నారాయణ, కన్నబాబు, రోజా, నాగేశ్వరరావు, వరలక్ష్మీ, పిట్టారెడ్డి, నారాయ ణమ్మ,జయశ్రీ, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వంశీ జన్మదిన వేడుకలు

వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తన జన్మదిన వే డుకల ను సోమవారం ప్రజల మ ధ్యేనే జరుపు కున్నారు. 3వవార్డు ఇందిరానగర్‌లో జరిగిన " నిన్ను న మ్మం బాబు" కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు, అభిమానుల సమ క్షంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వంశీ కి అందరూ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న జన్మదిన వేడుకలు ఎమ్మె ల్యే హోదాలో జరుపుకోవాలని అందరూ ఆకాంక్షించారు.



వార్డులో ప్రచారం చేస్తున్న వంశీకృష్ణ

బీజేపీ పాలనలో మత ఘర్షణలు పెరిగిపోయాయి

○ గాంధీని అవమానించిన వారిని చట్టపరంగా శిక్షించాలి ○ ద్రోణంరాజు



గాంధీ విగ్ర హం వద్ద నిరసన తెలుపుతున్న ద్రోణంరాజు, కాంగ్రెస్ నేతలు

విఖపట్నం, న్యూస్‌లీడర్ బీజేపీ పాలనలో దేశంలో మత ఘర్షనలు ఎన్నడూలేని విధంగా పెరిగిపోయావని కాంగ్రెస్ సీనియర్ నేత ద్రోణంరాజు శ్రీనివాసరావు ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్ నగరంలో హిందూ మహాసభ కార్యకర్తలు జాతిపిత గాంధీ విగ్రహానికి బొమ్మపిస్తోలతో కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసననలు చేప ట్టారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం నగరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ సమీపం లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీని వాస్ మాట్లాడుతూ దేశానికి స్వాతత్ర్యం తెచ్చిన జాతి పిత విగ్రహానికి బొమ్మ పిస్తులతో కాల్పులు జరపడం అత్యంత దారుణమన్నారు. ఈ అచాచకానికి పాల్పడ్డ వారి ని తక్షణమే చట్టపరంగా కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశా రు. గతంలో ఎన్నడూలేని విధంగా బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత మతోన్మాధ దాడులు పెరిగిపోయా యన్నారు. గాంధీ గొప్పదనాన్ని ప్రపంచ దేశాలు ఎంతో గొప్పగా చెప్పుకుంటుంటే బీజేపీ నాయకులు మాత్రం ఆయనకు కిం చపరిచే విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజ సమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇటువంటి మతోన్మాదులనుతక్షణమే కఠినంగా శిక్షించాలని లేకుంటే ప్రజలు సకాలం లో సరైన విధంగా బీజేపీకి బుద్ధి చెబుతారని ఆయన హెచ్చ రించారు. ఈ నిరసన కార్యక్రమంలో నగర అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, మంత్రిరాజశేఖర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్టీ ఎస్సీ న్యాయవాదుల సంఘం ఎన్నికలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : 2019-20గాను విశాఖజిల్లా ఎస్సీ ఎస్టీ న్యాయ వాదుల సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు ఛీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ కెపిదేశాయ్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ మిస్ హేమమా లిని, బలగ సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవా రం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలియజేశారు. అధ్యక్షస్థానానికి త్రిముఖ పోటీ ఏర్పడిందని విశాఖ జిల్లా న్యా యవాది వాగుపల్లి చిన్నారావు సమీప ప్రత్యర్థులైన గుడివాడ విజయ్‌కుమార్, తెరపల్లి సత్యారావులపై 63 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇతర సభ్యులుగా వైఎస్ ప్రెసిడెంట్‌గా టివి చక్రవర్తి, పొట్నూరి శ్రీనివాస్, జనర ల్‌సెక్రెటరీగా కె దేముడు, జాయింట్ సెక్రెటరీలుగా బద్దా విజయ్‌కుమార్, బొబ్బరాల ఆనందప్రసాద్, కుమారి గౌతమి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీమతి కె.నాగకు మారి, ట్రెజరర్‌గా పి.పద్మాభాయ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పీతల శేఖర్‌బాబు, వి.రవికుమార్, వై.శ్రీనివాసరావు, ఎల్.రవికుమార్, రామరాజు, డి.జనా ర్ధనరావు, బి.కృష్ణారావు, పి.అనంతకుమార్, వి.రమణమ్మ, జెవి సుగుణ కుమా ర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. ఛీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ఎన్నికైన అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ పత్రాలను అంద చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఎన్నికైన అభ్యర్థులకు అభినం దనలు తెలియజేసారు. ఈ

హామీలు అమల్లో కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

ఉత్తరాంధ్ర చర్చా వేదిక అధ్యక్షులు కొణతాల



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం రాష్ట్రానికి ఇస్తామన్న ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలు అమల్లో కేంద్రం మన రాష్ట్రంపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఉత్తరాంధ్ర చర్చ వేదిక అధ్యక్షులు కొణతాల రామకృష్ణ ఆరోపించారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఉదయం ఉత్తరాధ్ర చర్చావేధిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ యూనియన్ హామీలు వాటి అమలు, ప్రస్తుత స్థితిగతులపై స్వతంత్ర నిపుణుల భృందం ఒక నివేది కను ఇటీవల కేంద్రానికి అందజేయడం జరిగిందన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలు కనీసం అమలుచేయ లేదని ఈ నివేధికలో కేంద్రానికి తెలియజేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత నెల 29న ఉత్తరాధ్ర చర్చావేధిక ఆధ్వర్యంలో విశాఖనుంచి రైలుఘోష యాత్రలో ఢిల్లీ వెల్లి విభజన సమయంలో రాష్టానికి ఇస్తామన్న హామీలు తక్షణమే నెరవేర్చాలని ఉప రాష్ట్రపతితో పాటు వివిధ ప్రాతీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో పాటు రాష్ట్రానికి చెందిన ఎంపీలకు కలసి విభజన హామీలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. విభజన హామీల్లో భాగంగా 2014-15కు కేంద్రం నుంచి రూ.19వేల కోట్లు రావాల్సిఉండగా రూ.3,979 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా రూ.10 వేల కోట్లు రావాల్సి ఉందని తెలిపారు. విభజన సమయంలో రాష్ట్ర విభజన చట్టరూపకల్పనలో సక్రమంగా చేయకపోవడం వల్ల రాష్టానికి రూ.3వేల కోట్లు రాకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం జరి గిందని ఉపరాష్ట పతి దృష్టికి తీసుకువెల్లడం జరిగిందని కొణతాల తెలిపారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరంకు ఫేజ్ మెదటి దశలో రూ.8711 కోట్లు, రెండువ దశలో రూ 2,700 కోట్లు విడుదల చేయాల్సి ఉందన్నారు. అయితే మెదటి విడతలోనే ఇంకా రూ.3వేల కోట్లు విడుదల చేయకపోవడంతో నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్నాయని దీనిని దృష్టిలో వుంచుకుని నిధులు తక్షణమే కేంద్రం మజూరుచేయాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దుగ్గిరాజపట్నం పోర్టు నిర్మాణం రూ. 8వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసినా ఇప్పటికీ నిధులు మంజూరు చేయకపోవడంతో వీటి పనులుకూడా ముందుకు సాగడంలేదని తెలిపారు. జాతీయ ప్రాధాన్యత గల 11 సంస్థలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి రూ.12వేల 746 కోట్లు ఖర్చు చేయాల్సి ఉన్నప్పటికీ నేటికి రూ.845 కోట్లు మాత్రమే విడుదల చేయడం వల్ల ఈ జాతీయ ప్రాధాన్యతగల సంస్థల పనులుముందుకు రావడంలేదన్నారు. ఇప్పటికైనా విభజన సమయంలో ఇస్తామన్న ప్రత్యేక హోదాతో పాటు విభజనహామీలు తక్షణమే మంజూరు చేయాలని ఉపరాష్ట్రపతితో పాటు వివిద పార్టీలకు చెందిన నాయకుల దృష్టికి తీసుకు వెల్లినట్లుతెలిపారు. ఇప్పటికైనా కేంద్రం విభజనహామీలు తక్ష ణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమా వేశంలో ఉత్తరాధ్ర చర్చా వేధిక కన్వీనర్ జేవీ సత్యన్నారాయణ, అధ్యక్షుడు శివశంకర్‌తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడుని కలిసిన బొడ్డేటి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర వైయస్ఆర్సీపీ బీసీసెల్ అధ్యక్షుడు మాజీ శాసనసభ సభ్యులు జంగ కృష్ణమూర్తిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతంగాని యమకమైన నార్త్ బీసీ సెల్ ఇన్‌చార్జి బొడ్డేటి గంగామహేశ్, ఈకార్య క్రమంలో వి శాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోలగాని సేవలు ప్రశంసనీయం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ భారత్‌లో విశాఖజిల్లా నెంబర్‌వన్ స్థానంలో నిలవాలని గోలగాని అప్పారావు చేస్తున్న ప్రయత్నాన్ని అందరు అభినందించాల్సిందే. ఈ నేపథ్యంలో విశాఖ వాసులకు తడి పొడి చెత్తను వేరుచేయడం, ఆరుబయట మలమూత్ర విసర్జన చేయకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రతిరోజు బైక్‌పై మైక్ ప్రచారం చేస్తూ తెలతెలవారక ముందే ఆరుబయట మల మూత్ర విసర్జన చేస్తున్న వారిని తరిమికొడుతూ అప్పారావు చేపట్టిన ఆశయాలు ఆశలు నెరవేరాలని కోరుకుందాం.



బైకుపై ప్రచారం చేస్తున్న అప్పారావు

29వ వార్డులో 'జగన్ రావాలి-జగన్ కావాలి'




29వ వార్డులో ప్రచారం చేస్తున్న గరికిన గౌరీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 'జగన్ రావాలి-జగన్ కావాలి' కార్యక్రమంలో భాగంగా దక్షిణ నియోజక వర్గంలోని 29వ వార్డులోని కొబ్బరతోట ప్రాంతంలో సోమ వారం వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెల్లిక కరపత్రాలు పంపిణీ చేసి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాల్ని వివరించారు. ఈ సందర్భంగా గరికిన గౌరీ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. రాష్ట్ర విభజన తరువాత గత ఐదేళ్లుగా తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతు న్నార న్నారు. చంద్రబాబునాయుడుకు ప్రజలు అధికారమిస్తే.. ఆ అధికారాన్ని తమ కుటుంబం, పార్టీ కోసం ఉపయోగిం చుకుంటూ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రజావ్యతిరేక పాలన చేస్తున్న తెలుగుదేశం ప్రభు త్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. జగన్మో హన్‌రెడ్డి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజల సమ స్యలు పరిష్కారం అవుతాయన్నారు. పేదలు, మహిళలు, వృద్దులు, రైతులు, అన్ని వర్గాలకు చెందినవారికి మేలు చేకూరుతుందన్నారు. వైసీపీ ప్రకటించిన 'నవరత్నాలు' అమల్లోకి వస్తే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించడంతో పాటు, ప్రజలంతా సుఖ సంతోషాలతో వుంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీ సాయి దుర్గా గణపతి ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్వర్గీయ కారుకొండ అప్పారావు నర్సయమ్మ దంపతులు స్థాపించిన, వెంకటేశ్వర మెట్టపై వేంచేసియున్న శ్రీ సాయి దుర్గ గణపతి ఆలయం పంచమ వార్షికోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మావిడూరి గణేష్ శాస్త్రి సారథ్యంలో మూల విరాట్‌లకు పంచామృతాభిషేకములు, శ్రీ చక్రార్చన, మండపా వాహనము, సమస్త్ర నామము, అర్చనలు మూలమంత్ర హెూమములు, పూర్ణాహుతి నీరాజన మంత్ర పుష్పములు ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంత వాసులు పంచమ వార్షికోత్సవంలో పాల్గొని ఆలయ మూల విరాట్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కారుకొండ చిన్నారావు (చిన్న), ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎంవి రాజశేఖర్, పి రాము, పద్మ, సుజాత సీతమ్మ, స్థానికులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన ప్రారంభమైన పంచమ వార్షికోత్సవాలు 5వ తేదీతో ముగుస్తాయని తెలిపారు.

గాజువాకలో యోగబట్టీ ప్రారంభం



యోగబట్టీని ప్రారంభిస్తున్న తిప్పల చినఅప్పారావు

గాజువాక, న్యూస్‌లీడర్:మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాతగాజువాకలో 369గంటల యోగబట్టీని నిర్వహించనున్నారు. ఈ యోగబట్టీని గాజువాక వర్తక సంఘం అధ్యక్షుడు తిప్పల చినఅప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పాతగాజువాకశాఖ ఆధ్వర్యంలో యోగబట్టీని నిర్వహిస్తారన్నారు. మానవ జీవితానికి సంజీవిని వంటి యోగాను అభ్యశించేందుకు ఇది సదావకాశమన్నారు. యోగబట్టీని సద్వినియోగం చేసుకోవాడం ద్వారా మనిషి చైతన్య వంతుడై జ్ఞాపిక శక్తిని పెంపొందించు కోవచ్చున్నారు. శాంతి సామరస్యాలను కాపాడు కొనేందుకు యోగా దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బికె నాయుడు, బికె రమణ, బికె మమత తదితరులు పాల్గొన్నారు.

6న వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల శ్రీ వాసవీ కన్యాకాపరమేశ్వరి దేవాల యంలో ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవీ కళ్యాణమండప సంఘం, వాసవి విజ్ఞాన మండలి, నగరంలో గల అన్ని వాసవిక్లబ్‌లు సంయుక్త ఆధ్వర్యంలో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం ఈ నెల 6వ తేదీన నిర్వహిస్తున్నట్లు కన్యకాపరమేశ్వరి దేవాలయ సంఘ అధ్యక్షులు కొల్లూరు రాము, కార్యదర్శి పూసర్ల సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయములో తెల్లవారుజామున మూడు గంటలకు మూల విరాట్‌కు క్షీరాభీషేకం, అమ్మవారికి ప్రత్యేక ఆత్మార్పణ అలంకరణ, స్వర్ణపుష్ప పూజ, 102 మంది సుహాసినులచే సామూహిక కుం కుమ పూజలు, వాసవి హోమం, మధ్యాహ్నం 12.00 గంటలకు నారాయణ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుట్లు తెలిపారు. భారత భూమిపై జన్మించిన ఆదర్శమూర్తుల్లో ఒకరైన జగన్మాత, అవతార స్వరూపిణి, పరమేశ్వరుని అంశగా జనియించిన ఆర్యవైశ్యుల ఆరాధ్యదేవత అయిన శ్రీవాసవిమాత సుమారు 1010 సంవత్స రము ల క్రితం కాముకుడైన విష్ణువర్ధనుని కామతృష్ణను జ యించటం కోసం ధర్మాన్ని ఆయుధంగా జేసుకొని ధర్మ రక్షణ కోసమై వైశ్యజాతిని జాగృత పరచి తనతో పాటు 102 మంది ఆర్యవైశ్య దంపతులతో మాఘ శుద్ధ విధి యనాడు ఆత్మార్పణ చేసుకొన్న కారణంగా ప్రతి సం వత్సరం ఈ దినం 'వాసవి దేవి ఆత్మార్పణ దినం' గా జరుపుకొనుట ఆర్యవైశ్యుల ధర్మమని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో నగరంలోని ఆర్యవైస్యులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి కన్యకాప రమేశ్వరి అమ్మవారి కృపకు పాత్రులు కమ్మని కోరారు.

కులం పేరుతో దూషించి దాడిచేసిన

లాయర్‌పై కేసు నమోదు



విశాఖ క్రైం, న్యూస్‌లీడర్: కులం పేరుతో దూషించడమే కాకుండా దాడిచేసిన ఒక న్యాయవాదిపై పోలీసులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే...బాధితుడు కథనం ప్రకారం., నగరంలోని సింగ్‌హోటల్ సమీపంలోని శ్రీ బుక్ వరల్డ్‌లో పెంటకోట పూర్ణచంద్రరరావు వద్ద టి.పవన్‌కుమార్ పనిచేస్తున్నాడు. అయితే ఈ దుకాణానికి పైభాగంలోని ఆఫీస్‌లో రాజన పరమేశ్వరరావు, పిల్లా రాజీవ్‌లుంటు న్నారు. అయితే ప్రతి నెల వారు విద్యుత్ బిల్లు పవన్‌కుమార్‌కు ఇచ్చేవారు. అయితే ఆరు నెలలుగా విద్యుత్ బిల్లులు ఎక్కువగా వాడుకొని డబ్బులు ఇవ్వలేదు. అయినప్పటికీ అడుగుతునే వున్నాడు. అయి తే తన యాజమాని పూర్ణ చంద్రరావు గత ఏడాది డిశంబరు 6 వతేదీన ఒక కార్యక్రమానికి హాజరయ్యేం దుకు నిడదవోలు వెళ్తుండగా పరమేశ్వరరావు, పిల్లా చిన్నరాజు ఇంటి ఆవరణలో వున్న కొబ్బరికాయలు దొంగతనంగా తీసేందుకు ప్రయత్నించడంతో తమ యాజమానికి ఫోన్ చేసి, 100కు కూడా సమాచారం అందించారు. ఆ తరువాత అదే రోజురాత్రి యాజమాని కూడా తిరిగి విశాఖ చేరుకున్నాడు. అనంతరం విద్యుత్ బిల్లు విషయమై అడగ్గా పరమేశ్వరరావు, చిన్నరాజులు దుర్భాషలాడుతూ చంపేస్తానంటూ తనను బెదిరిం చినట్టు పవన్‌కుమార్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. తనను కులంపేరుతో దూషించారని ఫిర్యాదు చేయడంతో టూటౌన్ పోలీసులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీతో పాలు మరికొన్ని సెక్షన్‌లు కింద పరమేశ్వరరావు, చిన్నరాజులపై కేసు నమోదు చేశారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

పంచాంగం


శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర ఋతువు, మాఘ మాసం, శుక్ల పక్షం

పాడ్యమి (మర్నాడు సూ.ఉ.ముందు) ఉ.5-15 వరకు
ధనిష్ఠ పూర్తి
వర్జ్యం ప.10-32 నుండి 12-22 వరకు
దు.ము: ప.8-38 నుండి 9-34 వరకు
పు.దు.ము రా. 10-52 నుండి 11-47 వరకు
రా.కా.మ. 2-58 నుండి 4-33 వరకు

పసుపు పండగ..దండగ

గోరంత సాయం చేసి కొండంత ప్రచారం చేసుకోవడం టీడీపీకి బాబా అలవాటైపోయింది. పెంచిన పెన్షన్ల పేరు చెప్పి పబ్లిసిటీ చేసుకోవడం కోసం 'పండగ' అంటూ 'పసుపు' రంగుని రాష్ట్రానికి పూసే ప్రయత్నం అధికార తెలుగుదేశం పార్టీ చేస్తోంది. పెన్షన్ల వ్యవహారమొక్కటే కాదు, డ్వాక్రా మహిళలకు 'పసుపు - కుంకుమ' పేరుతోనూ నానా హంగామా చేస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలకు ఎక్కడికక్కడ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పెన్షన్ల ఎపిసోడ్‌కి పెద్దగా వ్యతిరేకత రాకపోయినా, డ్వాక్రా మహిళలు మాత్రం అధికార తెలుగుదేశం పార్టీకి ఎదురు తిరుగుతున్నారు. మంత్రులు సైతం ప్రజల నిలదీతతో బిక్కచచ్చి పోవాల్సి వస్తోంది. సాక్షాత్తూ మహిళా మంత్రి పరిటాల సునీతకి సొంత జిల్లాలో మహిళలు చుక్కలు చూపించేశారు. మహిళా మంత్రుల పరిస్థితే ఇలా వుంటే, పురుష పుంగవులైన మంత్రుల మాటేమిటి.? మహిళల శాపనార్థాల దెబ్బకి అధికార పార్టీ నేతలు పరుగులు పెట్టాల్సి వస్తోంది. ఎన్నికలకు సరిగ్గా రెండు నెలల ముందర చంద్రబాబు, 'దింపుడు కళ్ళెం ఆశ' అన్నట్టుగా, కుప్పలు తెప్పలుగా తాయిలాలు ప్రకటించేస్తున్నారు. అందులో పెన్షన్ల పెంపు ఒకటి. మామూలుగా అయితే పెన్షన్ డబుల్ అయినందుకు లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేయాలి. కానీ, ఆ పరిస్థితి కన్పించడంలేదు. డ్వాక్రా మహిళలు సైతం, పసుపు - కుంకుమ పథకం పట్ల పండగ చేసుకోవాల్సింది పోయి, 'అధికారం పోతుందని తెలిసి, ఇప్పుడు పబ్లిసిటీ స్టంట్లు చేస్తారా.?' అంటూ నిలదీస్తున్నారు. మొత్తంగా ఇప్పటి దాకా జరిగిన ఈ తతంగంపై చంద్రబాబు ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తెప్పించుకోగా, ఆ రిపోర్ట్ చూశాక ఆయనగారికి మైండ్ బ్లాంక్ అయిపోయిందట. ప్రజల్లో ఎంత వ్యతిరేకత వుందో చంద్రబాబుకి తెలియనిదేమీ కాదు. అందుకే, రాత్రికి రాత్రి కొత్త కొత్త పథకాలు ఆయన నుంచి వచ్చిపడిపోతున్నాయి. ఇవన్నీ ఓట్లను ఆకర్షించేందుకే. ఏ సర్వేలోనూ అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు కన్పించకపోవడంతో, ఓటమి తప్పదన్న భావనకు చంద్రబాబు వచ్చేశారు. 'వ్యతిరేకతను తగ్గించుకోవాల్సిందే..' అంటూ ప్రజలకు తాయిలాలు ప్రకటిస్తున్నారుగానీ, ఈ తాయిలాలతో పార్టీ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడ్డంలేదు సరికదా, జనంలోకి వెళ్ళిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు ఎదురవుతున్న చేదు అనుభవాలతో పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోతోందన్నది నిర్వివాదాంశం. నాలుగున్నరేళ్ళు మభ్యపెట్టినందుకు, జనం ఎదురు తిరగకుండా వుంటారా.? పథకాల లబ్దిదారులే ఇలా ఎదురు తిరుగుతోంటే, చంద్రబాబు పరిస్థితి రానున్న ఎన్నికల్లో ఎలా వుండబోతోందో ఊహించుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. 'మరీ రెండు ఎంపీ సీట్లతో టీడీపీ సరిపెట్టుకోవాల్సి రావడమేంటి.? అని కొందరు అనుమానం వ్యక్తం చేసి, అధికార పార్టీపై జాలి చూపారుగానీ.. పసుపు పండుగ చూశాక, ఆ రెండూ కూడా ఎక్కువేనన్న భావనకు ఎవరైనా రావాల్సిందేనేమో. అయితే కులమత పార్టీలకతీతంగా అర్హులైనవారందరికీ ఇవ్వవలసిన పింఛన్ పంపిణీలోనూ చింతమనేని వంటి ఎమ్మెలే టీడీపీ వారు ఇస్తున్న ఫించన్లు తీసుకోవడానికి వైకాపా అభిమానులకు సిగ్గు లేదా? అనడం, మంత్రి అచ్చెన్న మరో అడుగు ముందుకేసి 'మా డబ్బులు దొబ్బి జగన్‌కి ఓటు ఎలా వేస్తారనడం కొసమెరుపు.

రీడింగ్ రూమ్



రామతీర్థ
9849200385

విశాఖ దక్షిణం, నిత్యం సమస్యలతో రణం, వెదుకుదామా కారణం, అది నిర్లక్ష్య పాలనం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రాచీన చరిత్ర గల నియోజక వర్గాల్లో నెంబర్ వన్ మన వన్ టౌన్ నియోజకవర్గం. తీర్థపు రాళ్ళ కొండల మాటున వైశాఖేశ్వరుని ఆలయం, బౌద్ధం విలసిల్లిన నాగరికత నేడు సంద్రం అలల అడుగున ఉండగా మనకి అందుతున్న సమీప చరిత్రలో, బ్రిటిష్ వలస పాలనలో, తెలుగు ప్రాంతాల ఉత్తరాదిన, మన విశాఖపట్నం, అటు గంజాం వరకూ విస్తరించిన ఒకే ఒక పెద్ద జిల్లా. నూట యాభై ఏళ్ల కిందటే ఈ జిల్లా కలెక్టర్ ఆఫీసు పనిచేసినది మన వన్ టౌన్ నుంచే. బ్రిటిష్ వారి స్థావరంగా ఫాక్టరీ అంటూ ఏర్పాటు చేసిన ప్రాంతం వన్ టౌన్. ఒక ఫర్లాంగు చుట్టుకొలత లోపలే, మూడు మతాల ఆరాధన స్థలాలు వెలుగొందుతున్న ప్రశాంత బహుళ సంస్కృతికి కిరీటం.

భిన్న మతాల దేవాలయాలు, ఏ. వి. ఎన్ కాలేజీ వంటి విద్యా సంస్థలు, టర్నర్ చౌల్ట్రీ వంటి రహదారి సత్రములు, జమీందారీ కుటుంబాల నివాసాలు, ఉత్తరాంధ్రకే ప్రామాణికమైన వైద్య సౌకర్యాల కింగ్ జార్జ్ ఆసుపత్రి, విక్టోరియా ఘోషా ఆసుపత్రి, హిందూ రీడింగ్ రూమ్. కనెడియన్ బాప్టిస్ట్ మిషన్, ఇలా వన్ టౌన్ నియోజకవర్గంలో, ప్రతి అంగుళం చరిత్రతో నిండినదే. బురుజు పేట కనకమహాలక్ష్మి గుడి, లండన్ మిషన్ చర్చ్, మదరసాలు, ఒకప్పటి యూదుల ఫైర్ మాసోనిక్ టెంపుల్, పాత వైభవాల టౌన్ హాల్, ఇలా విశాఖ దక్షిణం కీర్తి సమున్నతం.

గురజాడ వారు పోర్ట్ భూముల సర్వేలో 1890 ల్లోనే పాల్గొన్నారు. అల్లూరి, శ్రీ శ్రీ, ఆరుద్ర, చదువుకున్న నేల. తెనుగు నుడి పేరిట ప్రసిద్ధులై, కవితా సమితి పెద్దగా, మారేమండ రామచంద్ర శాస్త్రి గారు నివసించిన ప్రాంతం. ఆధునిక కాలంలో, పోర్ట్, రైల్వేలు ఏర్పడి ఇక్కడినుంచే పని చేస్తున్నాయి. కోర్ట్ లు, ఎన్నో రాష్ట్ర / కేంద్ర ప్రభుత్వ ముఖ్య కార్యాలయాలు, వాణిజ్య వర్గాలు, అంతర్జాతీయ ఎగుమతులు, దిగుమతులు, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ జాతీయ ప్రధాన కార్యాలయం, ఇక్కడే నెలకొని ఉన్నాయి. విశాల సముద్ర తీరం, ఎత్తైన కొండలు, భౌగోళిక హద్దులుగా, ఇక్కడి ప్రజలు శ్రమ పడే వారు. ఎన్నో వృత్తులలో, సమష్టి మర్యాదలతో సహజీవనం చేసే తత్వం గల వారు. చదువుల్లో, పని పాటుల్లో పేరెన్నిక గన్నవారు. వైదిక వృత్తుల నుంచి, సాగర పుత్రుల వరకూ, మన విశాఖ దక్షిణం, ఎంతో జీవన వైవిధ్యత గల ప్రజలకు ప్రస్తుతం నివాస ప్రాంతం. స్వర్ణ కారుల కళ ఇక్కడ వందలేళ్ళ బట్టి వర్ధిల్లుతున్నది. వాడ బలిజలు, శెట్టి బలిజలు, బి.సి. వర్గాల ప్రజలు, మత్స్యకారులు, మైనారిటీ వర్గాల ప్రజలు, వీరి శ్రమ శక్తి వన్నెకెక్కిన ప్రాంతం మన విశాఖ దక్షిణం.

విశాఖ వన్ టౌన్ - అవుతుందా అభివృద్ధిలో నెంబర్ వన్?



నాడు చరిత్రాత్మకం , నేడు సమస్యాత్మకం,

మన సంకల్పబలంతో రేపు ప్రయోజనాత్మకం

మన ముందున్న సవాళ్లు శాస్త్రీయంగా తెలుసుకుందాం. ఎదురయ్యే సమస్య, పనిచేసేందుకు , పరిష్కరించేందుకు ఒక అవకాశంగా స్వీకరిద్దాము. మన కృషితో మలుచుకుందాం, చరిత్రలో ఘనమైన విశాఖ దక్షిణ నియోజకవర్గాన్ని, ఆధునిక, పరిశుభ్ర, సమస్త వసతుల కలబోతగా. మన లక్ష్యాలు కావాలి పర్యావరణ కాలుష్య నియంత్రణ. స్థానిక పరిశుభ్రత, సమర్ధమైన మురుగు నీటి వ్యవస్థ, వ్యర్థాల సేకరణ, వినియోగం, పబ్లిక్ ప్రదేశాల అభివృద్ధి, భిన్న మతాల దేవాలయ వ్యవస్థల మెరుగైన పరిసరాలు, విద్యా సంస్థల మరమ్మత్తులు, రోడ్లు, కాలువల శాస్త్రీయ ఏర్పాటు, బజార్లు, మార్కె ట్ ప్రదేశాల సమర్ధవంతమైన నిర్వహణ, క్రీడారం గానికి, బహిరంగ సమావేశాలకు పేరొందిన స్టేడి యం తిరిగి ఆట పాటలకు వేదిక చేసి పూర్వ వైభవం పొందేలా శ్రద్ధ తీసుకోవడం, ఔద్యోగిక అర్హతలు, వయసు, అనుభవం గల యువత కు తగు మార్గదర్శకాలు, నూటికి నూరు శాతం విద్యా వసతి, అందుకు తగు సహాయకాలు, మత్స్యకారులకు సాంకేతిక మద్దతు, రెల్లి వంటి అరుదైన భాషలకు ఆలంబన ఇవేవీ సాధించడం అసాధ్యం కాదు. కానీ మార్పు కోరే సంకల్పం దీనికి మూలం.

అప్పుడు దేవాలయాలు, విద్యాలయాలు, వైద్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, బంగారు పని రంగం, వస్త్ర వ్యాపారాలు, మత్స్యకారుల ప్రగతి, జిల్లాకే తలమానికమైన ఒకప్పటి జమీందారుల సాంస్కృతిక ఉనికి, ఇలా, ఏ విధంగా చూసినా విశాఖ దక్షిణం అటు మానవ జీవితంలో ప్రాచీనత, ఇటు ఆధునికతకు సంక్షిప్త దర్పణం. రాష్ట్రంలోనే అరుదైన మిశ్రమ సంస్కృతికి నిలువెత్తు నిర్వచనం. మన విశాఖ దక్షిణం వన్ టౌన్ నియోజకవర్గం యావత్తూ ఒక హెరిటేజ్ నియోజకవర్గం. విశిష్ట ప్రాచీన విభిన్న సంస్కృతీ కేంద్రం. దీని శతాబ్దాల చరిత్రకు తగు ఆధునిక హంగులతో తీర్చి తిద్దుకోవాల్సిన బాధ్యత మనందరిదీ. సమస్యలు మనల్ని ఓడించలేవు, అవి మనం సాధించవలసిన అభివృద్ధికి అవకాశాలు ఇస్తాయి. అలా ప్రగతి సాధన కోసమే మనం కృషి చేయడం అవసరం ఇవాళ.

పోర్ట్ కాలుష్య నియంత్రణ కోసం ధూళి రేపే కార్గో (సరుకులు) ఇతర దేశాల్లో, చైనా వంటి చోట్ల ఎలా నియంత్రించారో ఆ పద్ధతులను పాటిస్తే, చాలావరకూ ప్రజల ఆరోగ్యం బాగుపడుతుంది.

మురుగు నీటి వ్యవస్థ శాస్త్రీయ పద్ధతులలో రూపొందిస్తే, లండన్ వంటి ప్రాచీన నగరాల్లో వారు పాటించే విధంగా మనం కూడా తగు పారుదల మార్గాలు ఏర్పరచి, వాటిని చెత్త, వ్యర్థాలతో నింపకుండా క్రమశిక్షణ పాటిస్తే, సగం పరిసరాల మురికి, దాని ద్వారా కలిగే అనారోగ్యాలు తగ్గి పోతాయి.

క్రీడా రంగ వసతిగా, ఇతర బహిరంగ సభల వేదికగా, విశాఖపట్నంలో తొలుత నుంచీ ఉన్న మునిసిపల్ స్టేడియంలో పూర్వ ఖ్యాతి కోసం, ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గ ప్రగతిలో ప్రధాన భాగంగా తీసుకుంటే, తప్పక ఇక్కడ వాడుక, ఉపయోగం మెరుగుపడతాయి.

విద్యాలయాల సమున్నత నిర్వహణ, వైద్యాలయాల జవాబుదారీతనం, హోటల్ పరిశ్రమ , వాణిజ్య రంగం, చారిత్రక ప్రదేశాల నిర్వహణ, బజార్లు, కూడళ్ళు, మార్కెట్‌లు మన ఉమ్మడి సంపదగా భావిస్తే, వాటిని గర్వకారకమైన వ్యవస్థలుగా యువత భాగ స్వామ్యంతో రూపొందించుకోగలుగుతాము.

"వికాస విశాఖ" చర్చా వేదికలు, వార్డ్ క్లస్టర్ లలో నిర్వహిస్తూ, పబ్లిక్ ప్రణాళిక అనుసారంగా మన విశాఖ దక్షిణంలో ఎప్పటికప్పుడు సాధించిన, సాధించవలసిన అభివృద్ధిని, అంచనా వేసుకోవడం చాలా అవసరం.

హెరిటేజ్ నియోజకవర్గంగా, మనందరికీ ప్రతిష్టాత్మకమైన ఘన చరిత్ర గల విశాఖ దక్షిణ నియోజకవర్గం పూర్తి స్థాయి నవీనత, అంచనాల మేరకు అభివృద్ధి, వీటిని ఇంతవరకూ పాలకుల పట్టనితనం వల్ల మనం సాధించుకోవడంలో ఎనలేని జాప్యం జరుగుతున్నది. కొన్ని కీలకమైన ప్రజారంగ అభివృద్ధి ప్రాజెక్ట్‌లు అసలు మొదలు కాలేదు. నియంత్రణ చర్యలు, మంచి ఫలితాలను ఇవ్వడం లేదు. లక్షల ప్రజా బాహుళ్యం నివసిస్తున్న, మా నియోజకవర్గం వందలేళ్ళ చరిత్ర గలది అని చెప్పుకుంటూ, ఆధునిక మానవావాసంగా ప్రపంచం గుర్తించేలా ఎదగడానికి సమస్త సంపదలు, అర్హతలు, గల ఈ విశాఖ వన్ టౌన్ హెరిటేజ్ కాన్స్టిట్యూయెన్సీ సర్వతోముఖ అభివృద్ధికి సమర్ధత, సమన్వయం, సమష్టి కృషి లక్షణాలుగా పనిచేసే కార్యసాధకుల నాయకత్వం అవసరం.



సొమ్ములు ఎక్కడికీ పోనేదు..సత్యం

వాక్స్‌వేగన్ కంపెనీ కథ

రాష్ట్రంలో కియో కార్ల సందడి జరుగుతున్న వేళ కొందరు టీడీపీ వాళ్లు వాక్స్‌వేగన్ కంపెనీ వైఎస్ తేలేక పోయాడని, పదికోట్లు బొత్స అప్పగించేసాడని విమర్శిస్తున్నారు. సొమ్ములు పోనాయి ఏటి సేత్తాం అన్న బొత్స కామెంట్లు పైలైట్ చేసిన మీడియా ఆ తరువాతి పరిణామాలు అస్సలు చెప్పలేదు. అసలు తీ కంపెనీతో ఒప్పందం ముందు చంద్రబాబే చేసుకు న్నాడు. ఈ తరం వారికి అసలు ఆ కథ ఎంటో కూడా తెలియక పోవచ్చు. అందుకే ఆ వాక్స్ కథాకమీష్....

2002లో మహారాష్ట్రలో ఫ్యాక్టరీ పెట్టబోతున్నదన్న వార్తల నేపధ్యంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం వోక్స్ వాగెన్ ప్రతినిధులతో (ఇండియా ప్రతినిధి డాక్టర్. హెల్ముత్ మస్టర్, అతని సలహాదారు అశోక్ జెన్, భువన్ కుమార్ చతుర్వేది, జగదీశ్ అలగా రాజా, గాయత్రీ చంద్రవదన్, జోసెఫ్ వీ జార్జి) షుమారు రెండేళ్లకు పైగా పలుదఫాలు చర్చలు జరిపింది. విశాఖపట్నంలో 225 ఎకరాల భూమి ఉచితం, పదేళ్లు ఎటువంటి పన్నులు ఉండవు, ఉచిత విద్యుత్తు, ఉచిత నీరు ఇలా రకరకాలైన హామీలు వారికి ఇచ్చారు. వారికి మన ప్రభుత్వం ఇచ్చిన నజరానాలు చూసి చాలామంది విశ్లేషకులు ముక్కున వేలేసుకున్నారు. అయినప్పటికీ ప్రజల్లో ఏదో ఒక కార్ల తయారీ పరిశ్రమ వస్తుందేమోనని ఆశతో వాటిని పట్టించుకోలేదు. చంద్రబాబు ప్రభుత్వం కూడా చర్చలు చివరి దశకు వచ్చాయని, కార్ల ప్రాజెక్ట్ మనకే వచ్చిందని ఎన్నో సార్లు చెప్పింది. తర్వాత 2004లో అధికారంలోకి వచ్చిన రాజశేఖరరెడ్డి ప్రభుత్వం, భారీ పరిశ్రమల శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గత ప్రభుత్వ అడుగుజాడల్లోనే అదే ప్రతినిధులతో చర్చల్ని కొనసాగించారు. వోక్స్ వాగెన్ ప్రతినిధులు అప్పటి వైఎస్ ప్రభుత్వాన్ని వ్యక్తిగతంగా జనవరి 7 న కలిసి, అంతా ఫైనలైజ్ అయిపోయిందని, ఆంధ్రలోనే ఫ్యాక్టరీ పెడుతున్నామని చెప్పారు. త్వరలోనే మీకు ఆ సమాచారం అధికారికంగా కంపెనీ నుంచి రాబోతుందని చెప్పారు. జనవరి 10న అంతా ఫైనలైజ్ అయిందని ఒక అధికారిక లేఖ వోక్స్ వాగెన్ హెడ్ క్వార్టర్స్ నుంచి వచ్చింది. దాని ప్రకారం 5 మిలియన్ యూరోలు మన ప్రభుత్వం పెట్టుబడి పెడితే 49 శాతం వాటా మనకి, ఇక మిగతా పెట్టుబడి అంతా వోక్స్ వాగెన్ పెట్టి 51 శాతం వాటా వారు తీసుకుంటారు. ఎప్పడైనా ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో ఏదైనా ప్రాజెక్ట్ రూపుదాల్చటానికి వీరిద్దరి భాగస్వామ్యంతో ఒక కంపెనీ స్థాపించి, దానిలో వారి వాటా డబ్బులు డిపాజిట్ చెయ్యాల్సి ఉంటుంది. అలా పెట్టిన కంపెనీని స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పివీ) లేక జాయింట్ వెహికల్ జేవీ) అని పిలుస్తారు. ఈ కార్ల ప్రాజెక్ట్ కోసం వశిష్ట వాహన్ ప్రయివేట్ లిమిటెడ్ అనే కంపెనీ పేరు నీ జేవీ గా జనవరి 12, 2005 న ఢిల్లీలో రిజిస్టర్ చేసి ఆ అకౌంట్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపి తమ వంతు వాటా 5 మిలియన్ యూరోలను వెంటనే డిపాజిట్ చెయ్యమని కోరింది. ఇక్కడ ప్రాజెక్ట్ తెచ్చేసాం అనే అత్యుత్సాహంతో వెంటనే మొదటి విడతగా 2 మిలియన్ యూరోలను (11.67 కోట్ల రూపాయిలు) %ఐఐఐ% బ్యాంకు ద్వారా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్టక్చర్ (%జుఆ%) సంస్థ డిపాజిట్ చేసింది. దాని తర్వాత మన ప్రభుత్వ ప్రతినిధులు (బొత్స, తదితరులు) స్వయంగా జర్మనీలోని వోక్స్ వాగెన్ హెడ్ క్వార్టర్స్‌కి వెళ్లి అక్కడ ఈ ప్రతినిధులు పరిచయం చేసిన కొంతమందితో చర్చలు జరిపి అంతా బాగుందని, త్వరలో ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చబోతుందని చెప్పారు. (ఈ ప్రాజెక్ట్ రాబోయే ప్రాంతంలో బొత్స బంధువులు, అనుయాయులు ముందుగానే భూములు కొనుక్కారని అప్పటి ప్రతిపక్ష టి.డి.పి ఆరోపణలు కూడా చేసింది. ఇప్పటి అమరావతి వ్యవహారం లాగ.) అంతా బాగుంది అనుకొంటుండగా, జూన్ 15 నుంచి పుష్టర్ ని, అతని సలహాదారుడిగా ఉన్న అశోక్ జైన్ ని ఉద్యోగాల నుంచి తీసివేస్తున్నట్లు వోక్స్ వాగెన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ అందింది. ఒకప్పుడు స్కోడా కార్ల కంపెనీకి పెద్ద స్థాయిలో పని చేసిన సుస్టర్ ని వోక్స్ వాగేన్ కంపెనీ భారతదేశంలో విస్తరించటానికి, మన దేశ ప్రతినిధిగా నియమించుకొంది. అతను తనకు సలహాదారుడిగా అశోక్ జైన్ ని నియమించుకున్నాడు. ఈ మస్టర్ అంగోలా, చెక్ రిపబ్లిక్ వంటి దేశాలలో వోక్స్ వాగెన్ తో వ్యాపారం చేయాలనుకునే వారిని కలిసి, వారికి రకరకాల ప్రాజెక్టులు ఆశ చూపి దొంగ కంపెనీలు పెట్టి వారి వద్ద నుంచి డబ్బులు, వ్యభిచారం వంటి అనైతిక, అక్రమ పనులు చేస్తున్నాడని ఆరోపణలు రావటంతో అతన్ని ఉద్యోగం నుంచి తొలగించింది. అలాగే మన ప్రభుత్వం డిపాజిట్ చేసిన దానిలో నుంచి సగం (1 మిలియన్ యూరోలు) మస్టర్ తీసుకోగా, మిగతా సగం అతనికి సహకరించిన మన దేశం వారు పంచుకున్నారు. జులై 2005 లో వోక్స్ వాగెన్ కంపెనీ మరో ముఖ్య విషయాన్ని బయటపెట్టింది. అసలు ఆంధ్రప్రదేశ్ అనే రాష్ట్రంలో కార్ల కంపనీ పెట్టాలని ఏనాడు అనుకోలేదని, తమ ఇండియా ప్రతినిధిని ఆ రాష్ట్రంతో సంప్రదించమని కానీ, చర్చలు/బేరాలు జరపమని కానీ ఎన్నడు చెప్పలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అధికారికంగా ఒక లేఖలో తెలిపింది. ఈ లేఖ అందగానే, మన ప్రభుత్వాల ఆతృతని ఆసరాగా చేసుకొని మోసం చేశారని గ్రహించిన రాజశేఖరరెడ్డి వెంటనే దీని మీద సి.బి.ఐ ఎంక్వయిరీ వేశారు. అయినా, ఈ పదకొండు కోట్లలో కొంత బొత్సకి అందాయి అని ప్రతిపక్షం తీవ్ర విమర్శలు చేస్తుండటంతో, విచారణ జరగాల్సిన పరిశ్రమల శాఖలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బొత్స ఉండటం పద్ధతి కాదు అని అతన్ని ఆ శాఖ నుంచి తప్పించి మార్కెటింగ్ శాఖకి మార్చటం జరిగింది. తర్వాత, జరిగిన తప్పిదానికి పూర్తి భాధ్యత వహిస్తూ వోక్స్ వాగెన్ మన ప్రభుత్వానికి క్షమాపణలు చెప్తూ మనం చెల్లించిన 2 మిలియన్ యూరోలను తిరిగి చెల్లిస్తామని చెప్పింది. దీని మీద పూర్తి స్థాయి విచారణ జరగాల్సిందేనని, డబ్బుగా పదకొండు కోట్ల కన్నా ప్రభుత్వాన్ని మోసం చెయ్యటం సహించరాని విషయమని, తప్పు చేసిన ప్రతి ఒక్కరికి శిక్ష పడాల్సిందేనని రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఆ ఆఫర్ ఈ విగపు గించింది దీని మీద పరిశోధన చేసిన సి.బి.ఐ, సగం డబ్బులు వశిష్ట వాహన్ అకౌంట్ లో నుంచి జోసెఫ్.వీ.జార్జి అకౌంట్ లోకి మారాయని తెలుసుకొని, ఆ డబ్బుని స్వాధీనం చేసుకొని కోర్టులో జమ చేసింది. రాజా, గాయత్రీ తదితరుల్ని అరెస్ట్ చేసింది. జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కీలక సాక్షాలు సంపాదించింది. 150 పేజీల చార్జ్ షీట్ దాఖలు చేసింది. ఇందులో ప్రభుత్వం అత్యుత్సాహం తప్పితే ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని తేల్చి చెప్పింది. అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని పుస్టర్ కి 2010, సెప్టెంబర్ 21 న జర్మనీ కోర్టు 15,000 యురొాలు ఫైన్ విధించి, 10 నెలల జైలు శిక్ష విధించింది. జరిగినది ఇది అయితే వైస్సార్ ప్రభుత్వం అవినీతి వల్లే రావలసిన కార్ల ఫ్యాక్టరీ రాకుండా పోయిందని పదే పదే అసత్య ప్రచారం చేస్తూనే ఉన్నారు కొందరు. పొపాటు పడింది నిజం. మోసపోయింది నిజం. ఆ డబ్బులు తిరిగి ప్రభుత్వ ఖాతాలో జమయింది నిజం. కానీ అప్రదిష్ట తప్పలేదు. ఇంతరాద్ధాంతం జరిగాకా

ఇక అక్కడ ఫ్యాక్టరీ పెట్టడం బాగోదని వాక్స్‌వ్యాగన్ గుజరాత్‌కి తరలిపోయింది.

Volkswagen

దిన ఫలాలు

మంగళవారం -5-2-2019

మేషం: స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి కలిసి వచ్చే కాలం. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు.

వృషభం: పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడిలు తప్పవు. తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి.

మిధునం: రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనూహ్యమైన అవకాశాలు దక్కుతాయి. పూలు, పండ్లు, కొబ్బరి, చిరువ్యాపారులకు లాభం.మాట పడవలసివస్తుంది.

కర్కాటకం: ఆర్థిక విషయాలలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ప్రింటింగ్, స్టేషనరీ రంగాలవారికి పనిలో ఒత్తిడి చికాకులు తప్పవు. కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది.

సింహం: ఉద్యోగంలో వృత్తుల్లో ఉన్న స్త్రీలు భాగస్వామిని వదిలి దూరప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి. అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవలసి వస్తుంది.

కన్య: శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. విశ్రాంతికై చేయు ప్రయత్నాలు ఫలించవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. దూరదేశాలకు వెళ్ళే ప్రయత్నాలు

తుల: బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కుటుంబ సభ్యులు సలహాతో కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృశ్చికం: మీ సంతానం కోసం ధనం బాగా వ్యయం చేస్తారు. స్త్రీలకు ఇరుగుపొరుగు వారితో సఖ్యత అంతగా ఉండదు. క్రయవిక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

ధనస్సు: ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండడం మంచిది.

మకరం: ఎప్పటి నుండో వాయిదా పడుతునన పనులు పునః ప్రారంభమవుతాయి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. మీ మాట చెల్లుబాటు కాగలదు.

కుంభం: వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకుంటారు. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. బంధువుల కలయికతో మానసికంగా కుదుటపడుతారు.

మీనం: దైవ, పుణ్య కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. సోదరీసోదరుల మధ్య సమస్యలు తలెత్తుతాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు అనుకూలిస్తాయి.

మహాభారతం

కర్ణుని కడతేర్చేందుకు కృష్ణార్జునుల పరుగు

"ఎవరూ ఎవర్నీ చంపొద్దు! యుద్ధం అంతా నా వల్లనే కదా! దీనికి ఒకటే పరిష్కారం. నేను మళ్ళీ అరణ్యవాసానికి వెళ్ళిపోతాను. అప్పుడంతా హాయిగా ఆనందంగా ఉండండి" గబగబా ముందుకు నడిచాడు ధర్మరాజు. అడ్డుకున్నాడు కృష్ణుడు."ఏంటి బావా ఇది? పెద్దవాడివై ఉండి నువ్వు కూడా ఇలా ప్రవర్తిస్తే ఎలా చెప్పు" అడిగాడు."అర్జునుని మాటలు పట్టించుకున్నావా? అందుకా ఈ తెగింపు! అయితే నిజం చెబుతున్నాను విను! గాండీవాన్ని వేరొకరికి ఇవ్వాల్సిందిగా అర్జునుణ్ణి ఎవరయినా ఆదేశిస్తే ఆ ఆదేశించిన వ్యక్తి శిరస్సు ఖండిస్తానన్నది అతని ప్రతిజ్ఞ. అది నీకు తెలియదు. తెలియకుండా అర్జునుని నానారకాలుగా నిందించావు" అన్నాడు కృష్ణుడు. తర్వాత ప్రతిజ్ఞాపాలన ఎలా చెయ్యా లో, అన్నని తిట్టిన పాపాన్ని ఎలా ప్రక్షాళన చేసుకోవాలో అర్జునునికి తను చెప్పిందంతా ధర్మరాజుకి వివరించాడు కృష్ణుడు."అసలు సంగతి అది! అందుకే అర్జునుడు అలా ప్రవర్తించాడు" అన్నాడు కృష్ణుడు."అర్జునుడు చెప్పింది విన్నావు కదా! ఈరోజు అర్జునుడో కర్ణుడో ఎవరో తేలిపో తుంది. అనుమతించు! యుద్ధరంగానికి వెళ్ళి వస్తాం" అన్నాడు మళ్ళీ. నిజానిజాలు తెలియడంతో ధర్మరాజు పరుగున వెళ్ళి అర్జునుణ్ణి దగ్గరగా తీసుకుని గట్టిగా కౌగలించుకున్నాడు."దీనంతటికీ కారణం ఆ కర్ణుడే! ఇక వదిలిపెట్టకతన్ని. వెళ్ళి సంహరించి రా" చెప్పాడు ధర్మరాజు."సంహరించిగాని తిరిగి రాను! ఇది నా ప్రతిజ్ఞ" అన్నాడు అర్జునుడు."కృష్ణా! కర్ణుని సంహారంలో సహకరించాల్సింది నువ్వే! పద" అన్నాడు."మనదే విజయం! వెళ్ళి రండి" ఆశీర్వదించాడు ధర్మరాజు. కృష్ణార్జునులు రథాన్నెక్కి ముందుకురికారు.కర్ణుణ్ణి ఎలా చంపాలి? ఏ అస్త్రాన్ని ఉపయోగించాలి? ఏ శస్త్రాన్ని ప్రయోగించాలి? అసలు ఏ దిశగా అతన్ని ఎదుర్కోవాలి? ఎలా ఎదుర్కొంటే కర్ణుణ్ణి అవ లీలగా జయించవచ్చు అన్న ఆలోచనలో అర్జునుడు ముచ్చెమటలు పట్టిపోయాడు. అతన్ని చూ శాడు కృష్ణుడు. సన్నగా నవ్వాడు. ఇలా అడిగాడు.



"ఏంటి బావా! ఏంటా చెమటలు? కర్ణుణ్ణి ఎలా వధిస్తానని ఆలోచించాలోచించి అంతు చిక్కక అధైర్యప డుతున్నావా? మహామహులు భీష్మ ద్రోణులన్నే మట్టి కరిపించిన వాడివి, కర్ణుడు నీకో లెక్కా చెప్పు! బల పరాక్రమాల్లో నీకంటే అధికుడు అనుకుని కర్ణుడు నీకు ప్రతివీరుడనుకుని కౌరవులు మనతో యుద్ధం చేస్తు న్నారు. వారికి అసలు విషయం తెలియదు. కర్ణుడు నీ చేతిలోనే మరణిస్తాడు. ఇది నిజం! అదిగో నాకా దృశ్యం కనిపిస్తోంది" అన్నాడు కృష్ణుడు. "కౌరవసైన్యం మన సైన్యం కన్నా అధికం. అయితే మాత్రం... యు ద్ధంలో ఎలా అంతరించిందో చూశావా! నీ శస్త్రాస్త్ర జ్వాలల్లో పడి భస్మీభూతమ యిపోలేదూ! అలాగే ఈ కర్ణుడు కూడా నీ చేతిలో పడి మరణించాల్సిందే! అం దులో అనుమానం లేదు. కర్ణుడే కాదు, కృపాచార్యుడు, అశ్వత్థామ, కృతవర్మ, శల్యుడు కూడా నీ చేతిలో పరా జితులు కావాల్సిందే" అన్నాడు మళ్ళీ. "నిండు సభలో పాంచాలిని ఎంతగా ఆ కర్ణుడు అవమానించాడో ఒక్కసారి గుర్తు చేసుకో! చాలు! నీకెక్క డలేని బలం వస్తుంది. అభిమన్యుని విల్లు విరిచింది కూడా అతనే! ఆ కపటిని కడతేర్చడం నీ బాధ్యత. కర్ణుడు మరణిస్తే యుద్ధం ముగిసినట్టే! మిగిలిన రాజులను మనం పెద్దగా పట్టించుకోవవసరం లేదు" అన్నాడు కృష్ణుడు. కర్ణుని ఎలా సంహరించాలి అన్న ఆలోచన స్థానే అతన్ని సంహరించి తీరాలన్న ఆలోచనను అర్జుననిలో రేకెత్తిం చాడు. పగ ప్రతీకారాన్నీ జొప్పించాడు. "అదుగో కర్ణుడు" అంటూ అక్కడ యుద్ధరంగంలో విజృంభిస్తోన్న కర్ణుని చూపించాడు అర్జుననికి."కర్ణుని అంతు చూడాలి. నువ్వు చూడగలవు. నీవల్లనే అవుతుం దది" అంటూ రథాన్ని మరింత వేగంగా ముందుకు పోనిచ్చాడు కృష్ణుడు. అర్జునుడు గాండీవాన్ని ముద్దుపెట్టుకున్నాడు.

రాష్ట్ర ప్రజల పెద్ద దిక్కు చంద్రబాబు


అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తున్న మంత్రులు

కే.డి.పేట, న్యూస్‌లీడర్: రాష్ట్రంలోని ఐదుకోట్ల మంది ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద కొడుకుగా పెద్ద దిక్కయ్యారని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబును సిఎం చేయడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పాటుపడాలని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మరియు చేనేత జౌళిశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, రహదారులు మరియు భవనాలు శాఖామంత్రి అయ్యన్నపాత్రుడు కోరారు. దత్తత గ్రామం నర్సీపట్నం నియోజకవర్గం కృష్ణాదేవిపేట మేజరు పంచాయితీలో రూ 25 లక్షలతో కళ్యాణమండపం, రూ 30 లక్షలతో పశువైద్యశాల భవన నిర్మాణపనులకు మంత్రులు అయ్యన్నపాత్రుడు, కింజారపు అచ్చెన్నాయుడు శంఖుస్థాపనలు చేసారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగసభలో మంత్రులు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో వున్నప్పటికీ ప్రతీ పేదవాడు ఆనందంగా వుండాలనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలుచేస్తున్నట్లు చెప్పారు. మంత్రి అయ్యన్న మాట్లాడుతూ తన రాజకీయ చరిత్రలో ఈ ఐదేళ్లు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును రెట్టింపు చేసి, డ్వాక్రా మహిళలకు రెండో విడతగా రూ 10 వేలు చొప్పున పసుపు కుంకుమ అందించి ఆడపడుచులకు అన్నగా, వృద్ధులకు పెద్ద కొడుకుగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్టు కమిటీయార్డు ఛైర్మన్ ఎ. అప్పలనాయుడు, జడ్పిటిసి సిహెచ్ తారకవేణుగోపాల్, నాయకులు లగుడు ధనాజీ, చింతల నారాయణమూర్తి నాయుడు, ఆర్డీఓ విశ్వేశ్వర్రావు, గొలుగొండ తహశీల్దారు పి. అంబేద్కర్ తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో... దేశంలోనే ఎక్కడాలేని విధంగా 128 సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలందరికి అందే విధంగా అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. సోమవారం విలీన గ్రామాలలో జరిగిన కొత్తూరు నర్సింగరావుపేట, మండలంలో మామిడిపాలెం, బవులవాడ, సుందరయ్యపేట, వెంకుపాలెం, సీతానగరం, తగరంపూడి, మెట్టపాలెం, కూండ్రం, రొంగలివానిపాలెం, కుంచంగి, తుమ్మపాల గ్రామాలలో మహిళలకు పసుపు కుంకుమలతో చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మహిళా సంఘాలను పట్టించుకోలేనప్పటికీ మొట్టమొదటిసారిగా మహిళా సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత మహిళా సంఘాలదేనని పేర్కొన్నారు. నియోజకవర్గంలోనే విలీన గ్రామాలలో అభివృద్ధిపై అత్యధిక నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తున్నారన్నారు. ఇంకా రోడ్లు, డ్రైన్లు ఇతర అభివృద్ధికి రూ.14కోట్ల రూపాయలను మంజూరు చేశామన్నారు. జాతీయ రహదారిపై సెంటర్ లైటింగ్‌కు రూ.3.5కోట్లు మంజూరు చేశామన్నారు. రూ.12కోట్లతో త్రాగునీరు ప్రతీ ఇంటికి ఉచితంగానే కొళాయిలు వేసే విధంగా సంపతిపురం మినరల్ ప్లాంట్ నుంచి ఇక్కడికి పైప్‌లైన్లు వేస్తున్నారని అన్నారు. కొండ వాగులలో నివసిస్తున్న ఇళ్లు నిర్మించుకొని కూడా పట్టాలు లేనివారికి 350కి పంపిణీ చేస్తున్నామన్నారు. 50లక్షల రూపాయలతో మహిళా భవనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పథకాలను చేరవేసేందుకు మీ వద్ద నుంచి


ఎమ్మెల్యే పీలాను సన్మానిస్తున్న నాయకులు

ఎవరైనా డబ్బులు వసూలు చేసినట్లయితే 1100కు ఫోన్ చేసి నేరుగా ఫిర్యాదు చేయాలని అన్నారు. వెంటనే వారికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మళ్ల సురేంద్ర, ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి, కొణతాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పల్లెల గంగా భవానీ సిరసపల్లి సన్యాసిరావు, మిత్తిపాటి గోపాలరావు, వానపల్లి బాబూరావు, కసిరెడ్డి సత్తిబాబు, ఎస్‌కే కదరవల్లీ, కనుమరెడ్డి గోవింద, ఎర్రా సత్యనారాయణ, కోట్ని ఈశ్వరరావు, రేఖా రమణమూర్తి, రాపేటి రాము, సుంకర చంటి, గంగుపాం మహేష్, కర్రి దేముడు, కక్కా చెల్లయ్య, పచ్చికూరరాము, రొంగలి సూరిబాబు, పల్లెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో టీడీపీకి పట్టంకట్టాలి
మంత్రులు కింజారపు, అయ్యన్న

కశింకోట... కశింకోట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమం, ఇళ్ల స్థలాలకు పట్టాల పంపిణీ, పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ గతంలో ఏ పాలకులు చేయలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలపై మమకారంతో పసుపు కుంకుమ కింద ఒక్కొక్క మహిళకు పదివేల రూపాయల చొప్పున అందజేస్తున్నారన్నారు. ప్రతీ మహిళ తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. అనకాపల్లికి చెందిన నిరుపేద వారి అమ్మాయిని తెలుగుదేశం ప్రభుత్వం విదేశాలలో చదివించడానికి సహకారం అందిస్తుందన్నారు. త్వరలో రైతులకు నిత్యం సాగునీరందే విధంగా పోలవరం నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణరావు, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, మాజీ ఎంపీపీ పెంటకోట సుబ్బలక్ష్మి, నిమ్మదాల త్రినాధరావు, వేగి గోపీకృష్ణ, మాజీ సర్పంచ్ తిరుచోళ్ల నాగేశ్వరి, పెంటకోట రాము, సిదిరెడ్డి శ్రీనివాసరావు, పంచదార్ల సూరిబాబు, పొన్నగంటి నూకరాజు, గొంతిన శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, ఆడారి నర్సింగరావు, వేగి వెంకటరావు, కాండ్రేగుల సతీష్, మళ్ల లోవకృష్ణ, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పాల్గొన్నారు.

పూడిమడకలో.. అచ్యుతాపురం మండల పూడిమడక అతి పెద్ద మత్స్యకార గ్రామంలో సోమవారం పసుపు కుంకుమ పండగ భారీ బహిరంగ సభ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేరుగు బాపు నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సభకు ప్రజాప్రతినిధులు అధికారులు హాజరయ్యారు. పసుపు కుంకుమ డ్వాక్రా గ్రూపులు 229. సభ్యులు 2210 లుకు. 2 కోట్ల.21 లక్షలు పంపిణీ చేశారు. పసుపు కుంకుమ సభను ఉద్దేశించి ఎంపీపీ రాజన రమేష్ కుమార్, లాలం బాస్కరరావు మాట్లాడుతూ చంద్రన్న వరం సంక్షేమ సంబరం ఆడపడుచులను అభిమానంతో ఆదరించి వారి కళ్లలో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వం ఆశయమన్నారు. కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ కొండమ్మ, వైస్ ఎంపీపీ కాసులమ్మ, ప్రత్యేక అధికారి మిల్టన్, ఎంపీడీవో బలరాముడు, ఇఓఆర్డి పంచాయతీ స్పెషలాఫీసర్ వాసుదేవరావు, ఉమ్మడి అప్పారావు, దుబాయ్ వెంకటరమణ, ఎస్సీసెల్ అధ్యక్షులు లక్ష్మణ్, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.


పసుపు కుంకుమ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పీలా

పింఛన్ల పంపిణీ


చెక్కులను అందజేస్తున్న టీడీపీ నాయకులు గోపాలరావు పాపారావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: వృద్ధాప్యంలో ఉన్నవారికి ఒక పెద్ద కొడుకువలే ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు వృద్ధాప్య, వితంతు వికలాంగ పింఛన్‌ను పెంచారని టీడీపీ నాయకులు ఎం.గోపాలరావు, వానపల్లి పాపారావులు అన్నారు. సోమవారం ఉదయం జీవీఎంసీ విలీన గ్రామమైన కొప్పాకలో వీరు చేతులమీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధిక పింఛన్లను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణకే దక్కిందన్నారు. డ్వాక్రా సంఘాల సృష్టికర్త చంద్రబాబునాయుడని, ఆ సంఘాలలో ఉన్న మహిళలను ఎవరిపై ఆధారపడకుండా ఉండాలనే ఉద్దేశంతో మరో పదివేల రూపాయలను అందించడం జరుగుతుందని గోపాలరావు, పాపారావులు అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా అనకాపల్లి
ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి, న్యూస్‌లీడర్: తాను ఎమ్మె ల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అనకాపల్లి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. సోమవారం ఉదయం పట్టణంలోని మరుగుపడిన శారదానది బ్రిడ్జి వద్ద ఉన్న అన్నమయ్య పార్కు అభివృద్ధికి 93.56లక్షల రూపాయలతో నూతన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ముందుగా పట్టణంలోని 26, 27 వార్డులలో సుమారు రూ.28లక్షలతోను, కూరగాయల మార్కెట్ వద్ద రూ. 39లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, కాలువలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


అన్నమయ్య విగ్రహం వద్ద శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పీలా

దేశంలో అశాంతి సృష్టించవద్దు
జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి కత్తెర శ్రీధర్


పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కశింకోట, న్యూస్‌లీడర్: దేశంలో బీజేపీ ప్రభుత్వం అశాంతి సృష్టిస్తుందని జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి కత్తెర శ్రీధర్ ఆరోపించారు. సోమవారం కశింకోట గ్రామంలో మాట్లాడుతూ అఖిలభారత హిందూ మహాసభ సభ్యులు ఉత్తరప్రదేశ్‌లో జాతపిత మహాత్మగాంధీ దిష్టిబొమ్మని తుపాకులతో కాల్చడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రధాన రహదారిలో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మహాత్మగాంధీ పట్ల ఆ విధంగా ప్రవర్తించడం సరికాదని సోమవారం కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూరి ఆది సూరి అప్పారావు, జంగాల ఈశ్వరరావు, కోలపర్తి సత్యనారాయణ, వరహాలశెట్టి, పాలూరి గుప్తాజీ, వేగి ఆదినారాయణ పాల్గొన్నారు.

41 వార్డులో 'నిన్ను నమ్మం బాబు'



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 41 వ వార్డు 104 ఏరియా, విజయ నగర కోలని, 2, 3 బూత్‌లలో వార్డు అధ్యక్షుడు చల్లా. ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిన్ను నమ్మం బాబు మరియు రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసిపి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు హాజరయ్యి పార్టీ అధినేత ప్రవేశపెట్టిన నవరత్న పథకాలపై గడపగడపకు వెళ్లి అవగాహన కల్పించారు. రాజన్న రాజ్యం రావాలంటే కేవలం జగన్ మోహనరెడ్డితోనే సాధ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రములో నగర కార్యదర్శి షేఖ్.బాబ్జీ, 40 వార్డ్ వైసీపీ అధ్యక్షుడు గుజ్జు. వెంకట రెడ్డి, నంభాళ్ళ ఈశ్వరరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బాకీ శ్యామ్‌కుమార్‌రెడ్డి, కె.చిన్నా, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


టీడీపీలో పలువురు చేరిక :ఎమ్మెల్యే పంచకర్ల

అచ్యుతాపురం, రాంపల్లి న్యూస్‌లీడర్: యలమంచిలి శాసన సభ్యులు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆదివారం సోమవారం రాంబిల్లి మండలంలో కొండవారిపాలెం పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ జరిగింది. కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్.టి.ఆర్.భరోసా సభలో ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ తెదేపా నాలుగున్నరేళ్ల పాలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు వరాలు పండగ వాతావరణం కనిపించిందన్నారు. హరిపురం కొత్తూరు మామిడివాడ పంచదార్ల రాజకోడూరు గ్రామాల్లో పసుపు కుంకుమ నగదు అందించడంతో ప్రజలు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా ప్రభుత్వ అభివృద్ధిని చూసి పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలను స్వాగతిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల కార్యక్రమంలో ఎమ్మెల్సీ పప్పలపతిరావు, టిడిపి నాయకులు లాలం భాస్కరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.



పండగలా పసుపు-కుంకుమ

గోపాలపట్నం, న్యూస్‌లీడర్: పసుపు-కుంకుమ కానుక ఓ పండగలా కనిపిస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. జీవీఎంసీ 66, 68వ డివిజన్‌లకు సంబంధించిన



సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చెక్కుల్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ విభజనతో రాష్ట్రానికి జరిగిన ఆర్థిక లోటును పూడ్చుతూ, ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్న ఘనత చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 6వ జోన్ జెడ్సి సత్యనారాయణ, సీడీఓ సంతోష్, పీడీ ప్రసాద్, దేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

265 డ్వాక్రా గ్రూపులకు చెక్కుల పంపిణీ


చెక్కుల పంపిణీ చేస్తున్న వెంకటరావు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో సోమవారం ఉదయం వెలుగు పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం పసుపు కుంకుమ పథకం - 2లో 265 డ్వాక్రా గ్రూపులకు సంబంధించి రెండు కోట్ల 74లక్షల 30వేలు రూపాయల పింఛన్లను మండల ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి చదరం రామ్మోహన్ సత్యనారాయణ, వెలుగు సీఏ హనుమంతరావు ఆధ్వర్యంలో 2,914మంది లబ్ధిదారులకు పదివేల రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. మొదట విడతగా 2,500, రెండవ విడతగా 3,500లు, మూడవ విడతగా 4,000 రూపాయలను మూడు చెక్కులను అందజేశారు. అనంతరం 1,434 మందికి పింఛన్లను పింపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గండి దేవి, గండి గోవింద్, తుడుం పెద్దమ్మలతో పాటు వెలుగు, పంచాయతీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎండలో మహిళల అవస్థలు


ఎండలో అవస్థలు పడుతున్న మహిళలు

మాడుగుల, న్యూస్‌లీడర్: పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చెక్కులు తీసుకోవ డానికి వచ్చిన మహిళలకు పూర్తి స్థాయిలో టెంట్‌లు వేయకపోవడంతో వందలాది మంది మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చెక్కుల పంపిణీ కార్యక్రమం పది గంటలకు ప్రారంభం కావలసి ఉండగా 12గంటల వరకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కాలేదు. ఉదయం 9గంటలకు హాజరైన మహిళలు సాయంత్రం 5గంటల వరకు ఉండవలసి రావడంతో వారికి ఎటువంటి సౌకర్యాలు కల్పించలేకపోయారు. దీంతో కొంత మంది మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కశింకోటలో... కశింకోట మండల కార్యాలయం వద్ద మహిళలకు పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ, ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ, పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలకు సరైన సదుపాయంలేక టెంట్‌లు సరిపోక, కూర్చో వడానికి కుర్చీలు లేక చుట్టు ప్రక్కల అక్కడక్కడ నీడలో కూర్చున్నారు. కశింకోట డ్వాక్రా సంఘాల మహిళలంద రూ రావాలని ఆదేశాల మేరకు అధిక సంఖ్యలో వచ్చామని, ఎండలో నిలబడ్డామని, సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు హుటాహుటిన టెంట్‌లు రప్పించే ప్రయత్నాలు చేశారు.

సమాజ సేవలో వాసవీక్లబ్

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల వాసవీ క్లబ్ జోన్ ఛైర్మన్ శ్రీనాధు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ సభ్యులతో పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురు నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించే విధంగా శ్రేయోభిలాషి పథకం ఏర్పాటు చేసి నిరుపేదలకు ఆర్థిక సహాయం రూ.20వేలు అందించారు. అనకాపల్లికి చెందిన శ్రీనాధు బాబూరావు అనే కిడ్నీ బాధితుడికి రూ.16వేలు సహాయం అందించారు. రావిశెట్టి జంక్షన్ వద్ద ఉన్న మండల పరిషత్ పాఠశాలను దత్తత తీసుకొని విద్యార్థులకు చదువుకోవడానికి సామాగ్రి పంపిణీ


ఛైర్మన్ శ్రీనాధు శ్రీనివాసరావును సన్మానిస్తున్న మెహర్

చేస్తున్నారు. మాడుగుల వాసవీక్లబ్ సేవా కార్యక్రమాలను గుర్తించి ఇంటర్నేషనల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ మెహర్ శ్రీనాధు శ్రీనివాసరావుని ఘనంగా శాలువా కప్పి సత్కరించి, వాసవీ క్లబ్ ద్వారా మరిన్ని సేవాలు అందించాలని కోరారు.

రహదారి నిబంధనలను
ప్రతి ఒక్కరూ పాటించాలి

మద్యం సేవించి వాహనాలు నడపరాదు
ఎస్పీ బాబూజీ, డీఎస్పీ ప్రసాద్



మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
రోడ్డు ప్రమాదాలలో మరణించే 100మందిలో 29మంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారేనని, ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఎస్పీ అట్టాడ బాబూజీ అన్నారు. సోమవారం ఉదయం నెహ్రూచౌక్ జంక్షన్‌లో 30వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు సందర్భంగా ఏర్పాటైన ర్యాలీని ఎస్పీ బాబూజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర సమయాలలో 108కి, హైవే పెట్రోలింగ్ వాహనాలకు కాని ఫోన్‌చేసి సమాచారం అందించాలని బాబూజీ కోరారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ అతి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడరాదన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలనే విషయాలపై విద్యార్థులు ప్రజలలో అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ హీరో నందమూరి హరికృష్ణ వంటి తదితర ప్రముఖులు అతివేగం వలనే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు విడిచారని ప్రసాద్ అన్నారు. వెహికల్ ఇన్‌స్పెక్టర్ బుచ్చిరాజు మాట్లాడుతూ దేశంలో ప్రతి నిముషానికి ఒక ప్రమాదం జరుగుతుందని, మూడు నిముషాలకు ఒకరు మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల వలన లక్షా 50వేల మంది ప్రాణాలు విడిచారన్నారు. ముఖ్యంగా అతివేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ సిగ్నెల్స్ దాటి వెళ్లడం, పరిమితికి మించిన ప్రయాణికులను తీసుకెళ్లడం, మద్యం సేవించడం వంటి తదితర కారణాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయని బుచ్చిరాజు అన్నారు. ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సీటు బెల్ట్ ప్రతి ఒక్కరు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ తాతారావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సుధీర్, వేణుగోపాల్, ఉషా, ట్రాఫిక్ ఎస్ఐ స్వామినాయుడు, టౌన్ ఎస్ఐలు ఎం.శ్రీనివాసరావు, అప్పన్న, ఎన్‌సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలో భారీ ల్యారీని నిర్వహించారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ


టీడీపీ స్థాపించింది మహిళల కోసమే
మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి

యలమంచిలి, న్యూస్‌లీడర్:
ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించిన అన్న ఎన్టీ రామారావు ఆడ పడుచుల అభ్యున్నతికేనని అప్పటి నుండి ఇప్పటివరకు మహిళా ప్రగతి కోసమే తెలుగు దేశం పార్టీ పని చేస్తుందని ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. సోమవారం పట్టణంలో తులసినగర్‌లో గల 7, 8 వార్డుల్లో మహిళలకు పసుపు కుంకుమ కార్యక్రమం, పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాద్‌రాజు, వైస్‌చైర్మన్ కోదాడ సాంబ, పట్టణ కార్యదర్శి పెట్టా శ్రీను, టిడిపి నాయకులు ఆడారి శ్రీధర్, ఆడారి వెంకట్, మల్ల కొండబాబు, ఆడారి రమణ తదితరులు పాల్గొన్నారు.



నవ్వించిన హాస్య వల్లరి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలోని గవరపాలెం పార్క్ సెంటర్ వద్ద గల మళ్ల జగన్నాథం కళ్యాణమండపంలో ఆదివారం రాత్రి లాఫింగ్ కార్యక్రమం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. శ్రీనటరాజ డ్రమాటిక్ అసోసియేషన్ పెందుర్తి వారిచే తోడు కావాలి సాంఘిక హాస్య నాటిక అందరిని ఆకట్టుకుంది. సన్నికంటి ఆదినారాయణరావు చిత్రం భళారే చిత్రం యుగళ గీతాల నృత్య ప్రదర్శన అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఈవో ఎన్.సుజాత, రాజశేఖర్ దంపతులను లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర, క్లబ్ సభ్యులు శాలువా సత్కరించి సన్మానం చేశారు. అనంతరం సుజాత మాట్లాడుతూ లాఫింగ్ క్లబ్ కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా నిర్వహిస్తున్నారని, మళ్ల సురేంద్ర ఆధ్వర్యంలో ఎంతో చక్కటి ఉచిత వినోద కార్యక్రమాలు సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటులు ఎఫ్ఎం బాబాయ్, జబర్దస్త్ హాస్యనటుడు పీలా సత్తిపండు, వినకోట బుచ్చిరాజు, డీవీ కృష్ణారావు, మళ్ల భువనేశ్వరరావు, బొడ్డేడ శంకరరావు, బుద్ద సత్యనారాయణ, మళ్ల సూరిబాబు, ఆడారి జగన్నాధరావు ఇతర లాఫింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


శ్రీనూకాంబిక దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సుజాతను సత్కరిస్తున్న లాఫింగ్ అధ్యక్షులు సురేంద్ర తదితరులు

ప్రేక్షకులను ఆకట్టుకున్న తోడుకావాలి నాటిక...
గవరపాలెం మళ్ల జగన్నాధం కళ్యాణ మండపంలో లాఫింగ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీనటరాజ డ్రమాటిక్ అసోసియేషన్ పెందుర్తివారిచే తోడు కావాలి సాంఘిక హాస్య నాటిక బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత, పిల్లా సన్యాసిరావు దర్శకత్వంలో కడురమ్యంగా ప్రదర్శించారు. కైలాసం పాత్రదారి ఆదుర్తి భాస్కరరావు, కృష్ణ పాత్రదారి భీశెట్టి చంద్రశేఖర్, గోపాలం పాత్రదారి ఆళ్ల జనార్ధన్‌రావు, జింకుమూర్తి పాత్రదారి శరగడం సత్యనారాయణ, విల ఫోటోగ్రాఫర్ వల రమా, పాలవాడిగా కొయిలాడ ఈశ్వరరావు, ఒకరికొకరు పోటీగా నటించి ప్రేక్షకులు, పట్టణ ప్రముఖుల మన్ననలు పొందారు. ఈ నాటికకు మేకప్ దేముడు, మ్యూజిక్ రాజ్ వ్యవహరించారు.

ఏసీ నూతన కల్యాణ మండపం ప్రారంభం

పరవాడ, న్యూస్‌లీడర్: పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామం బీసీ కాలనీలో నిర్మించిన అధునాతన ఏసీ కల్యాణ మండపంను సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి కింజరపు అచ్చిన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ఎన్టీపీసీ సంయుక్తంగా మండపం నిర్మాణం చేపట్టిందన్నారు. దీనికి రూ.2.56కోట్ల వెచ్చించింది. అన్ని హంగులతో పూర్తి చేసుకొని మండపం ఆకట్టుకుంటోంది. గత బుధవారం ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి దంపతులు సత్యనారాయణ స్వామివ్రతం కూడా చేపట్టిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ నీలబాబు, ఆహార భద్రత మండలి సభ్యుడు పైలా సన్యాసిరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సంచలన వార్తాపత్రిక లీడర్

ఉత్తరాంధ్ర జోన్

రచయిత కొండలరావుకు సత్కారం

సీతంపేట న్యూస్ లీడర్. పొందూరు కు చెందిన నేషనల్ బుక్ ట్రస్టు క్లబ్ జీవిత కాల సభ్యులు వి.కొండలరావుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ పొట్లూరు హరికృష్ణ ఘనంగా సత్కరించారు. విశాఖపట్నం పౌర గ్రంధాలయంలో నా రంశెట్టి బాలసాహిత్య పీఠం ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో కొండలరావు ను సన్మానించారు ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు హాజరయ్యారు.



మోడీ సభపై నగర బీజేపీ నేతల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ హరిబాబు


విశాఖపట్నం, న్యూస్‌లీడర్: లాసన్స్ బే కాలనీలోని భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో బీజేపీ నగర డివిజన్ అధ్యక్షులు, మోర్చా పదాధికా రుల సమావేశం జరిగింది. బీజేపీ జా తీయ కార్యవర్గ సభ్యులు, ఎంపీ కం భంపాటి హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో ఈనెల 16న నగరంలో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభ గురించి చేపట్టవలసిన చర్యలను గురించి చర్చించారు. ప్రధాన మంత్రి మోడీ 2014 నుండి ఇప్పటి వరకు ఏ ప్రభు త్వం చేయని విధంగా యువ తకు స్కిల్ డెవలప్మెంట్, మాక్ ఇన్ ఇండియా ద్వారా ఉపాధి అవకాశాలు అలాగే ఉజ్జ్వల, సుకన్య సంవ ృద్ధి యోజన, భేటీ బచావో భేటీ పడావో ద్వారా మహిళలకు, ముద్రా యోజన ద్వారా చిరు వ్యాపారులకు, ఫసల్ భీమా యో జన, చిన్నా సన్నకారు రైతులకు సంవత్సరానికి రూ.6 వేలు పెట్టు బడి సహాయం, బీసీ కమిషన్ కు చట్టబద్ధత్త కలిపిం చటం, స్టాండ్ అప్ ఇండియా ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రుణ సదుపాయం కలిపించటం లాంటి ఎన్నో ప్రజా సంక్షేమచర్యలతో అందరి గుండెలలో చెక్కు చెదరని స్థానం సంపాదించారని అయన సభ కోసం విశాఖ పట్నంలో అధిక సంఖ్యలో ప్రజలు,కార్యకర్తలు హాజర వటానికి ఆసక్తిగా ఎదు రుచూస్తున్నారని తెలియచేసా రు. నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో బీజేపీ రాష్ట్ర సంస్థాన ప్రధాన కార్య దర్శి శ్రీ జి రవీంద్ర రాజు రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనా థరాజు, బీజేవైఎం రాష్ట్రాధ్యక్షులు రమేష్ నాయుడు, మాజీ మే యరు పులుసు జనార్దన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు నారాయణరావు ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అధి కార ప్రతినిధి బుద్ధా చంద్రశేఖర్, నగర ప్రధాన కార్యద ర్శులు కేశవకాంత్ , రవీంద్ర రెడ్డి, దామోదర్, సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు

ఛలోఅసెంబ్లీ విజయవంతం చేయండి



విజయనగరం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు 7వతేదీన తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్, జనరల్‌సెక్రెటరీ కె శేషగిరిబాబు, డి ఈశ్వర రావు పిలుపునిచ్చారు, లక్కపందిరి వీధిలోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీపీఎఫ్ రద్దుచేయాలని, ఐఆర్ ప్రకటించాలని, అడ్హక్ పదోన్నతులు అమలుచేయాలనే తదితర డిమాండ్లపై చర్చించారు. న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ న్యాయపరమైన డిమాండ్ల సాధనకై 7వతేదీన తలపెట్టిన ఛలో అసెంబ్లీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ బుఖారీబాబు, ఎస్టీల ఎస్ నారాయణరావు, ఎన్ని అప్పారావు, ఎపిటిఎఫ్ 1938 ఎస్ పైడిరాజు, ఎపిటిఎ రాము ఎస్సీ ఎస్టీల అమర్‌నాధ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదపరిచిన కామెడీ స్కిట్స్



స్కిట్ చేస్తున్న నటులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రతినెల మొదటి ఆదివారం నిర్వహించే కామెడీక్లబ్ హాస్య కదంబం ఆహూతులను మైరపించింది. దీనిలో భాగంగా స్థానిక పౌరగ్రంథాలయంలో కామెడీక్లబ్ సభ్యులు ప్రదర్శించిన గడుగ్గాయి స్టూడెంట్, భలే మందుబాబు, హోటల్, హార్ట్‌వీక్ తదితర స్కిట్స్ ఆకట్టుకున్నాయి. ఇందులో హాస్యనటులు జీవీ త్రినాద్, కోరుకొండ రంగారావు, వేముల భాస్కరాచారి, యిమ్మంది ఈశ్వరరావు, రావిగోపి కృష్ణ, ప్రసాద్, పోర్టు శేషగిరిరావు, హరి, చిరంజీవి, జోసిత పాల్గొని కామెడి స్కిట్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి స్టీల్‌ప్లాంట్ డిజిఎం చిట్టిబాబు, డైరెక్టర్ మల్లాదివిజయ్, స్టేట్ సోషల్ మీడియా సెక్రెటరీ సన్‌మూర్తి, కొణతాల రాజు, బాదం గిర్‌సాయి, చింతా ప్రభాకరరావు, కొరటాల ప్రభాకం రావు, హాస్యాభిమానులు తదితరులు హాజరయ్యారు. అంజలి డ్యాన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యచకితులను చేసింది. రైల్వేరమణ దంపతులు ఆలపించిన గీతాలు వీనులవిందుగాయించాయి.

రహదారి భద్రత చర్యలు పాటించాలి

మంత్రి అచ్చెన్నాయుడు



గోడ పత్రికను అవిష్కరించిన మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : సురక్షితంగా వాహనదారులు ఇంటికి చేరుకోవాలంటే రహదారి భద్రత చర్యలు తప్పకుండ పాటించాలని రాష్ట్ర రవాణ, బిసీ సంక్షేమశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయ ఆవరణలో రహదారి భద్రతా వారోత్సవాలులో భాగంగా రోడ్డు రవాణ సంస్థ వారు రూపొందించిన రహదారి భద్రత – ప్రతిజ్ఞ అను గోడ పత్రికను మంత్రి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రహదారి భద్రత చర్యలు పాటించాలని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. మద్యం సేవించి వాహనం నడుపరాదని, శిరస్త్రాణం ధరించాలని, రహదారి నిబంధనలు పాటించాలని, అతి వేగంగా ప్రయాణం చేయరాదని వాహనదారులకు వివరించారు. అలాగే శ్రీకాకుళంలో ఇస్కాల్ ఆలయం ఏర్పాటు చేయాలని అ సంస్థ ప్రతినిధులు మంత్రిని కలసి వినతిపత్రాన్ని అందజేశారు.

వైకాపా తోనే అభివృద్ధి సాధ్యం

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : రానున్న ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వైకాపా జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు అన్నారు. రామభద్రపురం మండలం నాయుడువలసలో ఆదివారం రాత్రి నాయకులు తాత్రాసు రామక ృష్ణ, లెంక సత్యారావు, ఎల్.హరినాథ్, కిలపర్తి సింహాచలం, ఎల్.రామారావుల ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అందించిన పసుపు–కుంకుమ చెక్కులు అంతా అప్పు అని మళ్లీ తీర్చుకోవాలని విమర్శించారు. ఇక బాబు మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ ముఖ్యమంత్రిని చేస్తే నవరత్నాలు అందిస్తారన్నారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మాయమాటలు విని మోసపోకూడదన్నారు. వైకాపా సమన్వయకర్త శంబంగి వెంకటచినప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్సీ వాసిరెడ్డి వరదరామారావు, ఇంటి గోపాలరావు, బొత్స కాశినాయుడు, పెద్దింటి రామారావు, శంబంగి వేణుగోపాలనాయుడు, మండల నేతలు పత్తిగుళ్ల ఏక్‌నాథ్, రాయల్, దర్రు పైడిరాజు, పూడి సత్యం, పతివాడ చంద్రశేఖర్, నాగిరెడ్డి కామేశ్వరరావు, మరిపి శ్రీనివాసరావు, మజ్జి బాలక ృష్ణ, ముల్లు సాగర్‌సాయి, తాడుతూరి అప్పారావు, గోవింద, అంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.45 లక్షలతో సామాజికభవనాలు

శృంగవరపుకోట, న్యూస్‌లీడర్ : శృంగవరపుకోట నియోజకవర్గంలో రూ.45లక్షలతో మూడు అంబేద్కర్ సామాజిక భవనాలు మంజూరయ్యాయని ఎమ్మెల్యేకోళ్ల లలితకుమారి తెలిపారు. పట్టణంలో ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి రూ.25లక్షలు, ధర్మవరం గ్రామంలో ఎస్సీ కాలనీలో సామాజికభవనానికి రూ.10లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ ఉప ప్రణాళిక కింద ఈ నిధులు మంజూరయినట్లు వెల్లడించారు.

ఏయూకి రూ.100 కోట్ల రూసా నిధులు



శిలా ఫలకాన్ని ప్రారంభిస్తున్న వీసీ నాగేశ్వరరావు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ఏయూ రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్ష అభియాన్ (రూసా) 2లో భాగంగా రూ 100 కోట్లు మంజూరు అయినట్లు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా 10విశ్వవిద్యాలయాలను గుర్తించి రూ 100 కోట్లు చొప్పున అందించిందన్నారు. జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమ మంలో ప్రధానమంత్రి లాంఛనంగా డిటిజల్ లాంచింగ్‌లో రూసా పథకంలో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్నిబీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, ఎంపీ కె.హరిబాబులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ 2020 నాటికి వందకోట్లతో వర్సిటీలో విద్యార్థులకు ఉపయుక్తంగా మౌళిక వసతులు కల్పన జరుపుతామన్నారు. తరువాతి దశలో వర్సిటీకి రూ 1000 కోట్లు 2025 నాటికి కేటాయింస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా కొన్ని ప్రభుత్వ విశ్వవిద్యాల యాలను గుర్తించి వీటిని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్ది ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలో ఒకటిగా నిలిపే దిశగా ఎంహెచ్‌ఆర్‌డి కృషిచేస్తోందన్నారు. ఎంపీ కె.హరిబాబు మాట్లాడుతూ ఏయూకు రూ 100 కోట్లు రూసా నిధులు మంజూరు కావడం మంచి పరిణామన్నారు. వీటి సహాయంతో మరింత అభివృద్ధి చేయడం వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, రూసా సమన్వయకర్త ఆచార్య కె.వి రమణ మూర్తి , ప్రిన్సిపాల్స్, డీన్స్ తదితరులు, పెద్దసంఖ్యలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాని ప్రసంగాన్ని, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.

డాక్ యార్డ్ ఉద్యోగులకు సంపూర్ణ సహకారం



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : నావల్ డాక్‌యార్డ్ కెటిబి అసోసియేషన్ ఉద్యోగులకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకా రాలు అందిస్తామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం మంత్రి నివాసంలో ఉద్యోగులు రూపకల్పన చేసిన డైరీని మంత్రి అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం గా పనిచేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యులను దశలవారీగా పరిష్కరిస్తామ న్నారు. నావెల్ డాక్‌యార్డు ఉద్యోగులు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారికి సంబంధించిన మెడికల్ రియంబర్సెమెంట్ ఇతర సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే కేంద్రానికి లేఖ రూపంలో రాయడం జరిగిందన్నారు. ఉద్యోగులు సొంతంగా అసోసియేషన్ భవనం నిర్మించుకోవడం ఆభినందనీయమన్నారు. డాక్‌యార్డు కేటిబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ అందరి సహకారతోనే సంఘం భవనం నిర్మించుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఈ భవనాన్ని పూర్తి చేసి ఉద్యోగులకు అంకితం చేస్తామన్నారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల చిరంజీవి, భాస్కరావు, ఇతర కార్యవర్గసభ్యులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంటాను ఘనంగా సత్కరించారు.

బీఎస్ రెడ్డికి రోటరీ ఎక్సలెన్స్ అవార్డ్



బీఎస్.రెడ్డిని అవార్డు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఇండియన్ మ్యాజిక్ అకాడెమీ వ్యవస్థాపక ఛైర్మన్, దమోస్ట్ ఒరిజినల్ ఇట్యూజనిస్ట్‌గా 'ఆస్కార్ ఆఫ్ మ్యాజిక్' అవార్డు పొందిన విశాఖవాసి బీఎస్ రెడ్డి ఖాతాలో మరో కలికితురాయి చేరింది. 'సాగర సమంగం' పేరుతో రోటరీ ఇంటర్నేష నల్ డిస్ట్రిక్ట్–3020 శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న వైజాగ్ కన్వెషన్‌లో నిర్వహించిన రెండు రోజుల సదస్సులో బీఎస్ రెడ్డిని 'రోటరీ ఎక్సలెన్స్' అవార్డుతో గౌరవించారు. కన్వెన్షన్ తొలి రోజైన శనివారం రాత్రి బీఎస్ రెడ్డి ప్రదర్శించిన అంశాలు ప్రపంచ వ్యాప్తంగా పీసీ సర్కార్ తర్వాత భారతీయ ఇంద్రజాలికుడిగా ప్రపంచ వ్యాస్తంగా బీఎస్ రెడ్డి బృందం సంపాదించుకున్న అభిమానం వెనుక కృషికి అద్దం పట్టాయి. రోటరీ డిస్ట్రిక్ట్3020 గవర్నర్ విశ్వనాథ్ దంపతులు, రోటరీ ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ పీజీడీ కృష్ణ శెట్టి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్డి నైపుణ్యాలపై ప్రశంసలు కురిపించారు.

తెదేపాలో చేరిన 150 కుటుంబాలు

లక్కవరపుకోట , న్యూస్‌లీడర్ : మండలంలోని ఎల్ .కోట తలారి గ్రామానికి చెందిన వై సి పి కి చెందిన 150 కుటుంబాలు అదే గ్రామానికి చెందిన టి డి పి సీనియర్ నాయకులు మారోతు రామారావు ,జనపరెడ్డి సంతోష్ కుమార్ అధ్వర్యంలో ఆదివారం ఎస్ .కోట ఎమ్మెల్యే కోళ్ల లలితా కుమారీ నివాస ప్రాంగణంలో వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ తమ పార్టీ అభివ్రుది ,సంక్షేమ పధకాలు అమలు తీరును చూసి తమ పార్టీని అదరేంచే విధంగా ఇతర రాజకీయ పార్టీల నుంచి భారీగా చేరడంతో హర్షిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త కె బి ఏ రామప్రసాద్ ,జెడ్ పి టి సి కరెడ్ల ఈశ్వరరావు ,విశాఖ డైరీ డెరెక్టర్ కాటమయ్య తదితరులు పాల్గొన్నారు .

ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో

వైఎస్సార్సీపీ నాయకుల సవాల్

పాచిపెంట, న్యూస్‌లీడర్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడిచిన ఇంతవరకు సాలూరు నియోజకవర్గంలోని పాచిపెంట మండలంలో అభివ ృద్ధి పనులు గాని, కార్యక్రమాలు గాని జరగలేదు అని మండల స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపించారు. 2004 నుండి 2014 సంవత్సరం వరకు అప్పటి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్. వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలో ఉన్నప్పుడు సాలూరు నియోజకవర్గంలోని పాచిపెంట మండలం అభివృద్ధి జరిగింది అని తెలిపారు. మండలంలోని పింద్రీంగి వలస గ్రామంలో వైస్ ఎంపిపి తట్టికాయల గౌరీశ్వరావు, వైఎస్సార్సీపీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సలాది అప్పలనాయుడు ఆధ్వర్యంలో స్థానిక విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సాలూరు ఎమ్మెల్యే పిడిక రాజన్నదొర పది సంవత్సరాలు ఎమ్మెల్యే పదవిలో వుంటూ పాచిపెంట మండలంలో కుల, మత భేదాలు లేకుండా ప్రజలు కోసం పాటుపడుతూ ఎన్నో అభివ ృద్ధి పనులు చేపట్టారు అని తెలిపారు. నీరు చెట్టు , ప్రతి పెదవానిక రెషేన్ కార్డులు, ఇల్లులు మంజూరు చేశారు అని అన్నారు. అలాగే మండలంలోని 33 కోట్లు రూపాయలతో 97 గ్రామాలకు సంభందించి త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో మెగా పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నారు అని అన్నారు. పాచిపెంట మండలంలోని సుమారు 800 కోట్లు రూపాయలతో అభివ ృద్ధి జరిగింది కానీ, ఈ రోజు సాలూరు టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ఆర్.పి. భంజదేవ్ మరియు నాయకులు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో అభివ ృద్ధి జరిగింది అని, మేమె అభివ ృద్ధి చేస్తున్నామని వారికి వారే గొప్పలు చెప్పుకుంటున్నారు అని వైఎస్సార్సీపీ నాయకులు ఎద్దేవా చేశారు. పాచిపెంట మండలంలో మండల అభివ ృద్ధి ఎవ్వరి టైంలో జరిగిందో తెలుసుకోవాలని అన్నారు. సవాల్ విశారారు.

బోగస్ సర్వే సంస్థలపై చర్యలు తీసుకోవాలి

.సాలూరు, న్యూస్‌లీడర్ : బోగస్ సర్వే సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర అన్నారు. ఇటీవల కొన్ని సర్వేసంస్థల పేరిట యువకులుగామాల్లోకి వెళ్లి ఓటరు కార్డు,రేషన్‌కార్డులను అడుగుతున్నారని, వారి వెంట తెచ్చుకున్న ట్యాబ్‌లలో ఏపీ యాప్ ఉందని, అందులో నుంచి వారు ఓట్లుతొలగిస్తున్నారని ఆరోపించారు. ఓటరు కార్డు, రేషన్ కార్డు అడుగుతున్న అపరిచిత వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేయాలని కోరారు.అటువంటి సంస్థలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు ఆరుపేజీల లేఖ రాసినట్లు తెలిపారు.

అన్ని రంగాల్లో భరోసా కల్పించాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రానున్న 17వ సార్వత్రిక ఎన్నికల్లోనైనా ఏస్సీ ఏస్టీలకు నాణ్యమైన విద్య, ఉపాది ఆర్థిక పారిశ్రా మిక రంగాల్లో తగిన వాటాతో పురోగతికి భరోసా కల్పించేలా దళిత మేనిఫెస్టోతో వచ్చే రాజకీయ విలువలు కల పార్టీలను మాత్రమే మా పేటల్లోకి అనుమతిస్తామని, అంబేద్కర్‌ను రాజ్యాంగాన్ని అవమానించే శక్తులను అంగీకరించే ప్రశక్తి లేదని యూ పీపీ ఏసీ మాజీ చైర్మన్ కేపీస్ చలం అన్నా రు. పౌరగ్రంథాలయంలోదళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వివిద దళిత సంఘాలతో జరిగిన 17వ సార్వత్రిక ఏన్నికలు – దళిత మేని ఫేస్టో రెండు టేబుల్ సమావేశం లో ముఖ్య అతీదీగా పాల్గొన్న చలం దళిత మేని ఫేస్టోను విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో సభా అధ్యక్షుడు డాక్టరు బూసి వేంకటరావు, డిహెచ్ పీఏస్, కేవీపీఏస్, గిరిజన సమాఖ్య, ఏఐడిఆర్ఎఫ్ దళిత హక్కుల సమాఖ్య, దళిత కులాల సంక్షేమ సంఘం, అంబేద్కరు మేమోరీయల్ సోసైటీ, భీమ్ సేన దళిత సేన మాల మహానాడు, ఏమ్ ఆర్ పీఏస్, రేల్లి సంక్షేమ సంఘం నుండి బొడ్డు కళ్యాణరావు, ఆర్ పి రాజు కూడా భూషణం, కొత్తపల్లి వెంకట రమణ .జీ రాంబాబు, మండే సత్యనారయణ, మాటురి చిన్నారావు పతివాడ రాంబాబు, రెయ్యి వెంకటరమణ, మామిడి రవి సిద్ధార్థ,ఈతలపాక సుజాత కాకర రమణ, శంకర్రావు కృష్ణారావు,చింతాడ సూర్యం తదితర దళిత నేతలు చర్చల్లో పాల్గొన్నారు.

ఎన్ఎఫ్ ఎస్‌జే నూతన అధ్యక్షుడుగా ఆళ్ల



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నేషనల్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ ఓబీసీ యువజన విభాగం ఏపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నర్సీపట్నం ప్రాంతానికి చెందిన ఆళ్లవెంకట రాజేష్‌ను నియమించారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షుడు నెల్లి గురుదేవ్, జాతీయ ఓబీసీ యూత్ అధ్యక్షుడు రాజుగౌడ్, జాతీయ ఎస్సీ ఎస్టీ విభాగ జాతీయ అధికార ప్రతినిధి అయిత శివకుమార్, మహిళా విభాగం జాతీ య అధికార ప్రతినిధి నాగమల్లేశ్వరి నియామక పత్రం అంద చేసారు. ఈ సందర్భంగా బీసీ యువత సంక్షేమంకొరకు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా పాటు పడాలని తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ బీసీ యువత సంక్షేమానికి, అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. బీసీ యువత అభివృద్ధికి ప్రణాళికలు రచించి వాటి అమలుకోసం ప్రభుత్వాలతో కలిసి ఆర్థిక సామాజిక మార్పుకు పాటుపడతానన్నారు. ఈ అవకాశం కల్పించిన జాతీయ ఓబీసీ యువజనసంఘం అధ్యక్షులు రాజుగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాజేష్‌కు జాతీయఓబీసీ వింగ్ తెలుగు రాష్ట్రాల అధికార ప్రతినిధి బిఎస్‌సిఎస్ రిష్, విశాఖ జిల్లా ఓబీసీ యువజన విభాగం కన్వీనర్ కేత మణికంట, అభినందనలు తెలిపారు.

సమాజ చైతన్యానికి 'నేనుసైతం' స్ఫూర్తిదాయకం



సమావేశంలో మాట్లాడుతున్న భూపతిరాజు రామకృష్ణరాజు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : 1940లో మహాకవి శ్రీశ్రీ కలం నుంచి జాలువారిన నేనుసైతం గేయం సమాజచైతన్యానికి, మార్పుకి స్ఫూర్తివంతం స్ఫూర్తిదాయకం. నేనుసైతమంటూ తనని తాను సమర్పించుకుంటూ, నిర్మాణంలోను, మార్పులోను రాబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు ప్రజా చైతన్య వేదిక కానున్నదని జాతీయ ఎన్నికల వేదిక వ్యవస్థాపకులు ఐఎఎస్ శర్మ అన్నారు.ఇప్పటికే 12 రాష్ట్రాల్లో కోట్లాదిమంది పౌరులు సభ్యులు చేరారన్నారు. ఈసందర్భంగా ఐకాన్ 19 నేనుసైతం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజల్లో అనంతమైన సానుకూల దృక్పధం ఉందన్నారు.నేడు లక్షలా దిమంది ప్రజలుసమాజానికి తమవంతుగా నిర్మాణాత్మకమైన కృషి చేస్తున్నట్టు తెలిపారు.నేనుసైతం వేదికలో ప్రజలలో ఎన్నికల భాగస్వామ్యం కొసం ఒక వేదికగా నిలవబోతున్నది.స్వచ్ఛం దంగా సేవా దృక్పదంతో ముందుకువచ్చిన వారిని ఏపీ లోక్‌సభ లేదా శాసన సభ ఎన్నికల్లో పోటీచేయగల ఉన్నతస్థాయి ఎన్నికల భాగ స్వామ్యం కోసం వేదిక పనిచేస్తుందన్నారు. ఏపీ స్వరాజ్ ఇండియా నాయకుడు భూపతిరాజు రామకృష్ణరాజు మాట్లాడుతూ దేశ రాజకీయాలు నేడు చారిత్రాత్మక మలుపులో ఉన్నాయన్నారు. ఐకాన్ 19 నేనుసైతం ప్రకారం వేలామంది పౌరులు రానున్న ఎనికల్లో సరైన అవగాహనతో అర్థవంతంగా జోక్యం చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వైఎస్‌ఛాన్సలర్ కెవిరమణ, స్వరాజ్ అభియాన్ వైస్‌ప్రెసిడెంట్ పురుషోత్తమ్, ఆల్ ఇండియా అగ్రికల్చరల్ వర్కర్స్ యూనియన్‌సభ్యులు పిఎస్ ఆజయ్, ఎఆర్‌టిడి సంస్థ వ్యవస్థాపకులు పి వాసు, మీకాన్స్ సంస్థ ప్రతినిబుధి రవికాంత్, చక్రి పాల్గొన్నారు.

ఘనంగా స్వరరంజని వార్షికోత్సవ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న గాయనీగాయకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వరరంజని లలిత గీత సంస్థ వారి స్వరరంజని లలిత సంగీత శిక్షణా కేంద్ర ప్రథమ వార్షికోత్సవ వేడుకలు స్థానిక పౌర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా డాక్టర్ జవ్వాది ప్రత్యూష వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వరబ్రహ్మ, లలిత సంగీత శిక్షణాకేంద్రం అధ్యాపకులు, గాయకులు టిఎల్‌ప్రసాద్ రచించిన గీతాలను శిష్యులు ఆలపించి ఔరా అనిపించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా గుంటూరు భారతి, విశ్వనాథ్ జయప్రభాశర్మ గాయనీగాయకు లను అభినందించారు. సంస్థ వ్యవస్థాపకులు కొసానా మాట్లాడుతూ 29సంవత్సరాలుగా ఎంతోమంది గాయనీ గాయకులను తయారుచేసిందన్నారు. సంస్థ అధ్యక్షురాలు జవ్వాది లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుసర్ల శేషమణి, శ్రీరాములు, సెక్రెటరీ వివి కనకదుర్గ, కోశాధికారి మరువాడ లక్ష్మి, గాయనీమణులు భానుమతి, కామేశ్వరి, మాధవి, ధనలక్ష్మి, ఉమాదేవి, సునీత, దుర్గా ప్రసన్న, లక్ష్మీరెడ్డి, సావిత్రి, సత్యవతి, సర్వరంజని సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కన్వీనర్ బి రమణ వందన సమర్పణ గావించారు.


ఎలగెలగా..!!

పింఛన్లలో కూడా కమీషన్లు !



రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పసుపు కుంకుమ సభలు.. మహిళా లోకాన్ని నివ్వెరపరుస్తున్నాయి. ఈ చేత్తో చెక్కులిచ్చి, ఆ చేతిలో ఒట్టు వేయించుకుంటున్నారు టీడీపీ నేతలు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకే ఓటు వేస్తామంటూ మాట తీసుకుంటున్నారు. ఇదెక్కడ బ్లాక్ మెయిలింగ్ అంటూ చాలామంది అసహనం వ్యక్తం చేస్తున్నా చేసేదేమీ లేక నాయకుల ఎదుట ఒట్టు పెట్టి వెళ్లిపోతున్నారు మహిళలు, వృద్ధులు. దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా ఇదే తంతు నడుస్తోంది. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే "మీకు సాయం చేస్తున్నా, నాకు అండగా నిలబడండి" అని చెబుతుంటే.. ఇక చోటా మోటా నాయకులు ఎందుకు వెనకాడతారు. కేవలం ఒట్లే కాదు.. పింఛన్లలో కమీషన్లు కూడా వసూలు చేస్తున్నారు టీడీపీ నేతలు. వికలాంగులకు జనవరిలో ఇవ్వాల్సిన 1500, ఫిబ్రవరిలో పెంచిన 3వేలు కలిపి మొత్తం 4500ఇవ్వాలి. అయితే చాలా చోట్ల వీరికి 4వేల రూపాయలే చేతిలో పెట్టి పంపిస్తున్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు ఇలా చిలక్కొట్టుడు ప్రారంభించారని ఆరోపణలున్నాయి. అధికారుల ప్రమేయం లేకుండా స్థానిక నేతలే తమ కనుసన్నల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించడంతో అక్రమాలకు ఆజ్యం పోసినట్టయింది. వృద్ధాప్య, వితంతు పింఛన్లలో కూడా కమీషన్లు దండుకుంటున్నారు. 200 నుంచి 300 రూపాయలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మొత్తానికి చంద్రబాబు అనుకున్నది ఒకటైతే, ఇక్కడ ఇంకోటి జరుగుతోంది. పింఛన్లు తీసుకుంటున్నవాళ్లంతా తనకు సంతోషంగా ఓట్లు వేస్తారని బాబు అనుకుంటుంటే.. కమీషన్ల రూపంలో పింఛన్ సొమ్ము కోల్పోయిన వాళ్లంతా చంద్రబాబుకి శాపనార్థాలు పెట్టుకుంటూ ఇళ్లకు వెళ్తున్నారు. పింఛన్లు పెంచితే దీవెనలు వస్తాయనుకుంటున్న చంద్రబాబుకి మహిళల శాపాలే మిగిలేట్టున్నాయి.

కోడెలా..ఇదెలా..?



వెనుకటికి కాంగ్రెస్ హయాంలో.. నాదెండ్ల మనోహర్ స్పీకర్ గా ఉన్న సమయంలో.. ఆయన మూడు రంగుల కండువాను మెడలో వేసుకుని తిరుగుతున్నాడని.. కొంతమంది విమర్శలు చేసేవాళ్లు. సీపీఐ నారాయణ అయితే.. ఈ విషయంలో నాదెండ్లను తీవ్రంగా విమర్శించేవాడు. స్పీకర్ హోదాలో ఉండి.. నాదెండ్ల అలా ఎలా కాంగ్రెస్ కండువా వేసుకుని తిరుగుతాడని ధ్వజమెత్తేవాడు. ఆ కండువా కేవలం కాంగ్రెస్ సొత్తు ఏమీ కాకపోయినా.. నాదెండ్ల అలా విమర్శలను ఎదుర్కొనాల్సి వచ్చింది. మరి కాంగ్రెస్ వ్యక్తిగా అప్పట్లో ఆ మాత్రం దానికే నాదెండ్ల అలా విమర్శలు ఎదుర్కొనాల్సి వచ్చింది.ఇక ప్రస్తుత స్పీకర్ విషయానికి వస్తే.. చాలా కసిగా వైరి రాజకీయ పక్షాలను విమర్శిస్తున్నా డీయన! జగన్ మోడీమో చేతి నీళ్లు తాగుతు న్నాడ ని.. చంద్రబాబు మాత్రం అద్భుత అభివృద్ధి కార్యక్ర మాలను అమలు చేస్తున్నా రని.. కోడెల అన్నాడు. అంతేకాదు.. ప్రతిపక్ష పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలని కూడా పిలుపును ఇచ్చేశాడీయన.ప్రధాని మోడీ ఏ మొహం పెట్టుకుని రాష్ట్రానికి రావాలని అనుకుంటున్నారు? అంటూ కసిగా విరుచుకుపడ్డాడు కోడెల. ఇంత వరకూ చరిత్రలో చాలామంది స్పీకర్లను చూశాం కానీ.. ఈ రేంజ్ లో రాజకీయాలు మాట్లాడిన వాళ్లు... ఇలా ప్రతిపక్షం మీద తీవ్రంగా ధ్వజమెత్తిన సందర్భాలు మాత్రంలేవని పరిశీలకులు అంటున్నారు.


ఏపీలో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారు : జగన్



దిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని వైకాపా అధినేత జగన్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. సీఈసీ సునీల్ అరోరాను జగన్ కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు చేరుస్తున్నారని ఈసీకి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మరోవైపు వైకాపా సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపిం చారు. ప్రజాసాధికార సర్వే, ఇంకో సర్వే అంటూ మోసాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రం లో పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడా నికి చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను కీలక పోస్టుల్లో చంద్రబాబు ప్రమోట్ చేస్తున్నారని ఆరోపించారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన 35 మందిని సీఐలు, డీఎస్పీలుగా ప్రమోట్ చేశారన్నారు.

డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్‌ను కూడా అదే కోవలో తీసుకొచ్చారని తెలి పారు. డబ్బు పంపిణీ కోసం పోలీసులను ఎలా వాడుకోబోతున్నారో వంటి విషయాలను ఈసీకి వివరిం చినట్లు జగన్ చెప్పారు. తనపై హత్యాయత్నం జరిగితే తప్పుదోవ పట్టించారని.. ఈ విషయాన్ని కూడా కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు.

పవన్ పోటీ చేస్తాడా?



విజయవాడ: ఇదివరకూ ఈ విషయంపై పవన్ ప్రకటన చేశాడు. తను అనంతపురం జిల్లా నుంచి పోటీ చేస్తున్నట్టుగా పవన్ ప్రకటించాడు. సినిమాల్లో ఈ హీరోలు చెప్పిన మాటకు కట్టుబడి ఉంటారు. ఏంచెబితే అదే చేస్తారు. అయితే నిజ జీవితంలో వీళ్ల రాజకీయంలో మాత్రం అంత సీన్‌లేదు. పవన్ కల్యాణ్ కూడా అందుకు మినహాయింపు కాదు. గత ఎన్నికల ముందు పవన్ చెప్పిన మాటలకూ.. ఆ తర్వా త వ్యవహరించిన తీరుకు పొంతనలేదు. అలాగే అనంతపురం నుంచి పోటీ చేస్తున్నట్టుగా ప్రకటించిన పవన్.. ఇప్పుడు ఆ మాటనూ నిలబెట్టుకునేలా లేదు. అనంతపురాన్ని ఉద్ధరించేందుకు అక్కడ నుంచి పోటీ అని చెప్పిన పవన్.. వచ్చే ఎన్నికల్లో పోటీచేసి తను పరువు పోగొ ట్టుకోకుండా.. కుల సమీకరణాలు అనుకూలంగా ఉండే సీటును వెదుక్కొంటున్నాడని ప్రచారం జరు గుతూ ఉంది. తన పార్టీ ఖాయంగా గెలిచే ఎమ్మెల్యే సీటును పవన్ వెదుక్కొంటున్నట్టుగా తెలుస్తోంది. ఆ అన్వేషణలో ఏ సీటు తేలుతుందో.. పవన్ ఎక్కడ నుంచి పోటీచేస్తాడో చూడాల్సి ఉంది. ఒకవేళ పవన్ ఆఖరి నిమిషంలో ఎన్నికల బరిలోంచి తప్పుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అంటే తను ఎన్నికల బరి నుంచి తప్పుకున్నా, తన పార్టీనే ఎన్నికల బరి నుంచి తప్పించినా పెద్దగా ఆశ్చర్యాలు ఉండవు. ఇప్పటి వరకూ పవన్ తీరులో ఎంతోమార్పు ఉంది. రేపు కూడా అవేమార్పులే జరగవచ్చు. పవన్ టార్గెట్ ప్రస్తుత ఎన్నికలు కాదని, రెండువేల ఇరవై నాలుగు ఎన్నికలు అని అంటు న్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ–వైసీపీ తలపడితే.. ఒక పార్టీ గెలిచి మరోటి ఓడితే.. ఓడిపోయే పార్టీ స్థానాన్ని తను ఆక్రమించాలనేది పవన్ లెక్క అనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటికే పవన్ అభ్యర్థులను కూడా ప్రకటించేశాడు. కాబట్టి.. జనసేన బరిలో ఉంటున్నట్టే. ఇంతకీ పవన్ పోటీచేస్తాడా.. లేక తను రాష్ట్రమంతా తిరిగి ప్రచారం చేయాలి కాబట్టి.. తను పోటీ చేయనట్టుగా ప్రకటిస్తాడా.. అనేది వేచిచూడాల్సిన అంశం.

టీడీపీకి ఇంకా అభ్యర్థుల కొరతా..

విజయవాడ: గత ఎన్నికల్లో గెలిచిన వారున్నారు, ఓడిన వారూ పార్టీలోనే ఉన్నారు. ఇంకా ఇరవై మూడు మంది సిట్టింగులు ఫిరాయించారు! గత కొన్నాళ్లలో కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా పలువురిని చేర్చుకున్నారు! అయితే ఇంత చేసినా తెలుగుదేశం పార్టీకి ఆశ తీరినట్టుగా లేదు. అభ్యర్థులు ఇంకా ఇంకా కావాలి అన్నట్టుగా తెలుగుదేశం పార్టీ వ్యవహ రిస్తూ ఉండటం గమనార్హం.కర్నూలులో ఆల్రెడీ సిట్టింగ్ ఎంపీని ఫిరాయింపుజేసుకున్నారు. అయినా.. ఆశ తీరలేదు. ఇప్పుడు కర్నూలు మాజీ ఎంపీ కోట్లను చేర్చుకునే ప్రయత్నంలో ఉంది తెలుగుదేశం. ఆ వ్యవహారం అలా సాగు తూ ఉండగానే.. అరకు మాజీ ఎంపీ కిషోర్ చంద్రదేవ్ కు కూడా తెలుగుదేశం వల వేసేసిం దని తెలుస్తోంది. కాంగ్రెస్‌కు రాజీనామా చేసేసి నట్టుగా ప్రకటించారు కిషోర్ చంద్రదేవ్. ఈయన తెలుగుదేశం పార్టీలో చేరుతున్నాడని తెలుస్తోంది. కిషోర్ చంద్రదేవ్ కాంగ్రెస్ తరపున పలుసార్లు విజయం సాధించారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత కూడా కాంగ్రెస్ లోనే నిలిచి ఈయన రాజకీయంగా దెబ్బతిన్నారు.అరకు నుంచి పోటీ చేయించడానికి ఈయనను తెలు గుదేశం పార్టీ తీసుకుంటోందని తెలుస్తోంది. ఎంతమంది ప్రజాప్రతినిధులను పార్టీలోకి చేర్చుకున్నా.. చేరి వచ్చిన వారిపై చంద్ర బాబుకు నమ్మకం లేనట్టుగా ఉంది. ఎంతమంది నేతలు వస్తే తన పార్టీ అంత బలోపేతం అవు తుందని బాబు అనుకుంటున్నట్టున్నారు!అది కూడా అధికారంలో ఉన్న పార్టీ.. ఇలా తెరమ రుగు అయిన నేతలను కూడా తీసుకొచ్చి తన తరపున బరిలోకి దింపుతుండటం విశేషమే. ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందన్న నేపథ్యం లోనే.. చంద్రబాబు నాయుడు తెరమరుగు అయిన నేతలను తెచ్చి వారి పాత ఇమేజ్ లను ఉపయోగించుకోవాలని చూస్తున్నట్టున్నాడని విశ్లేషకులు అంటున్నారు



జీశాట్–31ను ప్రయోగించనున్న ఇస్రో

హైదరాబాద్: ఇస్రో మరో కమ్యూనికేషన్ శాటిలైట్‌ను ప్రయోగించనున్నది. ఈనెల 6వ తేదీన జీశాట్ 31ను ఫ్రెంచ్ గయానా నుంచి నింగిలోకి పంపనున్నారు. టెలివిజన్ అప్‌లింక్, డీటీహెచ్ టెలివిజన్ సర్వీసుల కోసం దీన్ని వాడనున్నారు. 15 ఏళ్ల మిషన్ లైఫ్‌తో దీన్ని ప్రయోగిస్తున్నారు. జియోస్టేషనరీ ఆర్బిట్‌లో క్యూ బ్యాండ్‌ను మరింత బలోపేతం చేయనున్నారు. ఏరియేన్ 5 రాకెట్ ద్వారా 2535 కిలోల బరవున్న శాటిలైట్‌ను ప్రయోగిస్తున్నారు. భారత భూభాగంతో పాటు దీవి ప్రాంతాలకు జీశాట్ 31 సిగ్నల్స్ అందిస్తుంది. వీసాట్ నెట్‌వర్క్, టెలివిజన్ అప్‌లింక్స్, డిజిటల్ శాటిలైట్, డీటీహెచ్ టెలివిజన్ సర్వీసు, సెల్యూలార్ కనెక్టివిటీ కోసం జీశాట్ 31ను వినియోగించనున్నారు.

గుజరాత్‌లో కాంగ్రెస్‌కు షాక్

అహ్మదాబాద్ : కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, ఉన్‌జా నియోజకవర్గం ఎమ్మెల్యే ఆశా పటేల్ పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఆశా పటేల్ ఓ లేఖ రాశారు. పార్టీలో విభజన రాజకీయాలు ఎక్కువ అయ్యాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈబీసీ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను కల్పిస్తే.. కాంగ్రెస్ పార్టీ మాత్రం కులాల మధ్య విబేధాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. గుజరాత్ కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు ఎక్కువయ్యాయని, పార్టీ పెద్దలు తనను విస్మరిస్తున్నందునే పార్టీని వీడాల్సి వస్తుందని ఆశా పటేల్ పేర్కొన్నారు.

వ్యక్తిగత కారణాల వల్లే ఆశా పటేల్ పార్టీని వీడారని స్టేట్ కాంగ్రెస్ చీఫ్ అమిత్ చవ్‌డా స్పష్టం చేశారు. అయితే ఆశా పటేల్ రాజీనామాను స్పీకర్ రాజేంద్ర త్రివేది ఆమోదించినట్లు సమాచారం. ఇక ఉన్‌జా నియోజకవర్గంలోని వాద్‌నగర్‌లో ప్రధాని మోదీ జన్మించారు. గత ఎన్నికల్లో ఆశా పటేల్‌కు 81 వేల 797 ఓట్లు పోలయ్యాయి. దీంతో డాక్టర్ ఆశా పటేల్ దాదాపు 19 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2012లోనూ బీజేపీ ఎమ్మెల్యే నారయణ్ పటేల్‌పై ఆశా పటేల్ గెలిచారు. 2012లో బీజేపీ అభ్యర్థి సుమారు 25వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు.

అనిల్ కంపెనీల షేర్లు కుదేల్..!

ఆర్‌కామ్ దివాలా పరిష్కార పిటిషన్ వార్తల ప్రభావం ఇతర కంపెనీలపై

ముంబయి: అనిల్ ధీరుభాయ్ అంబానీ గ్రూప్‌నకు చెందిన పలు కంపెనీల షేర్లు నేటి ట్రేడింగ్‌లో అమ్మకాల ఒత్తిడికి గురవుతున్నాయి. ట్రేడింగ్ ఆరంభంలో ఆర్‌కామ్ షేర్లు 48 శాతం విలువ కోల్పోయి రూ.6కు చేరింది. ఆ తర్వాత మెల్లగా పుంజుకొని నష్టాలను తగ్గించుకొన్నాయి. ఉదయం 11.47 గంటల సమయంలో ఆర్‌కామ్ షేరు 37.5శాతం నష్టంతో రూ.7.25 వద్ద ట్రేడవుతోంది. మరోపక్క రిలయన్స్ క్యాపిటల్ 14శాతం, రిలయన్స్ నేవల్ అండ్ ఇంజినీరింగ్ 13శాతం, రిలయన్స్ ఇన్ఫ్రా 10శాతం, రిలయన్స్ హోం ఫైనాన్స్ 9శాతం, రిల యన్స్ పవర్ 9శాతం, రిలయన్స్ నిప్పన్ లైఫ్ అసెట్ మానేజ్‌మెంట్ 5శాతం వరకు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)కు రుణ పరిష్కార ప్రణాళిక ప్రతిపాదన సమర్పించనున్నట్లు రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) తెలిపింది. ప్రస్తుతం కోర్టు వెలుపల అమలు చేస్తున్న ఆస్తుల విక్రయ ప్రణాళిక మాదిరిగానే ఇది ఉంటుందని వెల్లడించింది. దివాలా పరిష్కార ప్రక్రియకు వెళ్లడానికి అనిల్ అంబానీ నేతృత్వంలోని ఆర్‌కామ్ గత వారం నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆర్‌కామ్ ఆస్తుల విక్రయానికి 100% రుణదాతల అనుమతి లభించడం సవాలుగా మారింది. కంపెనీ ఆస్తుల విక్రయానికి టెలికమ్యూనికేషన్ల విభాగం (డాట్), టీడీశాట్, పలు కోర్టుల వద్ద న్యాయపరమైన సమస్యలు తలెత్తాయి. ఎన్‌సీఎల్‌టీ 66 శాతం మెజారిటీ నిబంధనతో తమకు 100 శాతం అనుమతులు లభిస్తాయని కంపెనీ భావిస్తోంది.



అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ మహాధర్నా



అమరావతి, న్యూస్‌లీడర్: వైఎస్‌ఆర్‌సీపీ పిలుపుమేరకు అగ్రిగోల్డ్ బాధిత బాసట కమిటి ఆధ్వర్యంలో సోమవారం అమరావతిలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలమూలలు నుండి లక్షలాది మంది అగ్రిగోల్డ్ బాధితులు, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. విశాఖ జిల్లా నుండి అగ్రిగోల్డ్ బాధితుల తరుపున వైసీపీ విశాఖ పార్లమెంట్ అగ్రిగోల్డ్ బాధిత బాసట కమిటి అధ్యక్షులు నడుంపల్లి కృష్ణంరాజు, విశాఖ ఉత్తర నియోజకవర్గ బాధిత బాసట కమిటీ కన్వీనరు పామీటి బాబ్జి తదితరులు పాల్గొని తమ తమ ప్రాంతాలో ్ల వున్న బాధితుల జాబితాను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది అగ్రిగోల్డ్ బాధితులున్నారని, వారున్యాయం కోసం చాలా సంవత్సరాలుగా పోరాడుతున్నారన్నారు. అయినప్పటికీ, తెలుగుదేశం ప్రభుత్వం స్వంత లాభాలు చూసు కుంటూ బాధితులకు తీరని అన్యాయం చేస్తోంద న్నారు. ఈ నేపథ్యంలో బాధ్యత గల రాష్ట్ర ప్రతిపక్షనేతగా వైఎస్‌ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి బాధితులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. అగ్రిగోల్డ్ బాధిత బాసట కమిటి ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఉద్యమాలు చేయడంతో ఇప్పుడిప్పుడే ప్రభుత్వం కళ్లుతెరిస్తోందన్నారు. తక్షణమే బాధితుల జాబితాను ప్రకటించడంతో పాటు,వారికి ఇవ్వాల్సిన సొమ్ములు చెల్లించాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని కృష్ణంరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ జిల్లా వైసీపీ కార్యదర్శి షేక్ బాబ్జి,విశాఖ పార్లమెంట్ జిల్లా బిసి సెల్ సెక్రటిరీ వాసుపిల్లి రాంబాబు, సంతోష్, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,బాధితులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలి

వాయిస్‌ఆఫ్ ముస్లిమ్స్ డిమాండ్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్రా జిల్లాలో 4 లక్షలమంది, నగరంలో 2 లక్షల మంది ముస్లింలు ఉన్నారని అయితే ప్రాతినిధ్యం వహించే నాయకులు కరువయ్యారని, రాబోయే ఎన్నికల్లో సీటు కేటాయించాలని ముస్లింలు డిమాండ్ చేసారు. వాయిస్‌ఆఫ్ము స్లిమ్స్ పేరిట ముస్లిం తాటిచెట్లపాలెం పెద్దూరు మసీద్ వద్ద సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకుడు ఎస్‌కె మునీర్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ పరిధిలో ఇద్దరు ప్రజా ప్రతినిధులు ప్రాతినిధ్యం వహించారన్నారు. ఆతరువాత ముస్లిమ్స్ కు ప్రాతి నిధ్యం లేకుండా పోయిందన్నారు. ఉమ్మడి ఏపీలో ముస్లిం జనాభాకు ముస్లిం శాసనసభ్యులుగా ఉన్నారని, కానీ విభజనానంతరం ఏలూరునుంచి ఇచ్ఛాపురం వరకు లేరని చెప్పారు. ముస్లింలకు ఏ పార్టీ సీటు కేటాయిస్తుందో ఆ పార్టీని గెలిపించుకుం టామని వెల్లడించారు. విశాఖలో ఎక్కడైనా లేదా ఉత్తర నియోజకవర్గంలో సీటు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా సంతకాల సేకరణ చేసారు. ఈ కార్య క్రమంలో వాయిస్ ఆఫ్ ముస్లిమ్స్ అధ్యక్షుడు మెహ బూబ్ షరీఫ్, కార్యదర్శి ఏఎస్ సలీం, అహ్మద్ వలీ, హైదర్‌ఆలీ సింకా, అహ్మదుల్లా ఖాన్, ఎండీ నజీర్, సలీం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ హోటల్ ప్రారంభం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలోని బీచ్‌రోడ్‌లోని ఒక హోటల్‌లో లీ సూత్ర, ముంబాయి అనుబంధ విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'ఆంధ్రా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ హోటల్'’పేరిట వారసత్వపు కళాత్మకతను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రా ఆర్ట్స్‌అండ్ క్రాఫ్స్ హోటల్ జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రా ఆర్ట్స్‌అండ్ క్రాఫ్ట్ హోటల్ లేసూత్ర వారి మూడవ మైలురాయి ప్రాజెక్టుగా 24 బొటిక్ గదులు కలిగి ప్రపంచంలోని 50 ఆర్ట్స్ హోటళ్ళ సరసన చేరిందన్నారు. ఇందులో 80కి పైగా గదులు, 7 కాటేజీలు, 3 సింగిల్ బెడ్ రూమ్ అపార్టుమెంట్లు వున్నా య న్నారు. ఆంధ్రా కళలు, కళాఖండములు విశదీకరించే రీతిలో సుమా రు 70 శిల్పాలు, కళాత్మక చిత్రాలను హోటల్ వద్ద ఏర్పాటుచేయడంతో ప్రపంచ మొదటి హేండీక్రాఫ్ట్ (హస్తకళల) హోటల్‌గా రూపొందించినట్టు ఆయన తెలిపారు. ఆంధ్రా జాతీయ పురస్కార విజేతలైన కళాకారులు ఇంటీరియర్ డిజైనర్లు, పని నిపుణులు, శిల్పులు అత్యంత కళాత్మకంగా తొలిసారిగా కళాఖండాలు అమర్చినట్టు తెలిపారు. ఈ హేండి క్రాఫ్ట్ హోటల్ కేవలం విశ్రాంతి పొందే గమ్యస్థానంగా మాత్రమే కాక వ్యాపార, కార్పోరేట్ ప్రయాణికులు బోర్డురూమ్ వేళల ఆనంతరం వారికి తగిన అనుభూతి కలుగుతుందన్నారు. స్థానిక కళాకారులు రూపొందించిన ఎన్నోరకాల కళాత్మక వస్తువుల విక్రయించే ఆంధ్రా క్రాఫ్ట్ గిఫ్ట్ షాపు కూడ ఈ హోటల్‌లో వుందని,నగర ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నిర్వాహకులు,ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.


పింఛన్ల సొమ్ముతో పంచాయతీ కార్యదర్శి పరారీ


సత్యవేడు : చిత్తూరు జిల్లాలో ఓ పంచాయతీ కార్యదర్శి చేతివాటం ప్రదర్శించాడు. భారీ మొత్తంలో పింఛన్ల సొమ్మును కాజేసి పరారీలో ఉన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్యవేడు మండలంలోని పంచాయతీ కార్యదర్శి నాగరాజు.. సిరణంబూదూరు, కదిరివేడు పాడు గ్రామ పంచాయతీలలో పంపిణీ చేయాల్సిన సామాజిక పింఛన్ల మొత్తం రూ.11 లక్షలను తీసుకొని ఉడాయించాడు. సంబంధిత ఎంపీడీవో జ్ఞానేశ్వర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వటంతో స్పందించిన పాలనాధికారి ప్రద్యుమ్న పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసి మరో అధికారిని నియమించారు. నాగరాజు స్వస్థలం శ్రీకాళహస్తి మండలం పానగల్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా ఏర్పేడులో అతను ఇలాంటి సంఘటనకు పాల్పడినట్లు పోలీసులు చెప్పారు.

టీటీడీ ఏంచేస్తున్నట్టు

తిరుపతి: శ్రీవారి సంపదకు కన్నాలు పెడుతూనే ఉన్నారు. ఇదివరకే డైమండ్లు పోయాయనే వార్తలు రాగా.. ఈసారి తిరుపతిలో కొలువైన శ్రీ గోవింద రాజస్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులకు అలంకరించే మూడు కిరీటాలను దోచేశారు. టీటీడీ ఆధ్వర్యంలోని ఆలయంలో ఇలాంటి ఘటనలు చోటు చేసు కోవడం నిజంగా దురదృష్టకరం. ఇది ఇంటి దొంగల పనే అంటున్నారు. అయితే ఇంత జరుగుతుంటే టీటీడీ ఏంచేస్తున్నట్టు? అనేది శేష ప్రశ్న.అందులోనూ అది శ్రీమాన్ చంద్రబాబు నాయుడిగారు ఏర్పాటు చేసిన టీటీడీ బోర్డు. ఇప్పటికే మాయమైన శ్రీవారి సంపదకు సంబంధించిన ఆరోపణలను అస్సలు లెక్క చేయలేదు. వాటిని ప్రస్తావిస్తే.. వాళ్లు హైందవ ద్రోహులు అన్నట్టుగా ఎదురుదాడి చేశారు. ఇప్పుడేమో మళ్లీ కిరీటాలు మాయమయ్యాయి. మరి ఈసారి ఏమంటారు? అబ్బే.. కిరీటాలే లేవని తేలుస్తారా.. లేక కిరీటాలు మాయమైపోయాయని అంటారా? కిరీటాల కథ ఎత్తితే.. వందల కోట్ల రూపాయలకు పరువు నష్టం దావాలు వేస్తారా? ఇలాంటి మహాపచార ఘటనలు వేరే ప్రభుత్వాల సమయంలో చోటు చేసుకుని ఉంటే.. చంద్రబాబు నాయుడు ఎలా స్పందించే వారో.. ఎవరికీ చెప్పనక్కర్లేదు.బాబు, ఆయన మందీమార్బలం ఒక రేంజ్లో ఈ వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకునేవారు. చంద్ర బాబు పాలనలో టీటీడీలో ఇలాంటి వివాదాలు రొటీన్ అయిపోయాయి. ఇలాంటి అపచారాలకు చంద్రబాబు పాలనలో లైసెన్స్ ఉన్నట్టేనేమో!

సత్యసాయి స్పోర్ట్‌మీట్‌లో విశాఖ బాలికల ముందంజ







విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీసత్యసాయి స్పిరిట్యువల్ సిటి గుంటూరులో ఫిబ్రవరి 1నుంచి 3వ తేదీవరకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ మీట్‌లో ఏపీ నుంచి 11పాఠశాలలనుండి , తెలంగాణ లోని 2 పాఠశాలలనుంచి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా శ్రీ సత్య సాయి సేవా ఆర్గనైజేషన్ ఆల్ఇం డియ ప్రెసిడెంట్ నిమిష్ పాండ్య, ఏపీ మాజీ డిజిపి, మాజీ సెంట్రల్‌విజిలెన్స్ కమిషనర్ హెచ్‌జె దొర, ఎపి & తెలంగాణ కన్వీనర్‌లు కమల పాండ్ల, నేషనల్ కోఆర్డినేటర్, బాల వికాష్ విభాగం, శ్రీ సత్యసాయి సేవా ఆర్గనై జేషన్ నీత ఖన్నా తదితరులు పాల్గొని విజేతలకు మెడల్స్, ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందచేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఎస్‌జిచ లం, ఏపీ కన్వీనర్ శ్రీసత్యసాయి విద్యావిహార్ ఎ కౌసల్య, ప్రిన్సిపాల్ శ్రీసత్యసాయి విద్యావిహార్ విశాఖ పట్నం విజేతలను అభినందించారు.

బహుమతులు పొందిన విశాఖ స్కూల్ విద్యార్థులు: 100మీటర్ల పరుగుపందెంలో సిహెచ్ మేఘన ప్రథమ విజేతగా, ఎ సాయి సంహిత ద్వితీయ విజేతగా నిలిచారు. షార్ట్‌పుట్‌లో బి.నందిని ప్రథమస్థానంలో, సి.మానస ద్వితీయ స్థానంలోను, లాంగ్‌జంప్‌లో ఎ సాయి సంహిత ప్రథమస్థానంలో, 400మీటర్ల రిలే పరుగు పందెంలో సిహెచ్ మేఘన, ఎసాయి సంహిత, ఎం శృతి సంహిత, ఆర్ దీపిక కీర్తి, 200మీటర్ల రేస్‌లో ఆర్ దీపికా కీర్తి, ప్రథమస్థానంలో, ఆర్. హేమ హర్షిణి ద్వితీయస్థానంలో, 300 మీటర్ల రేస్‌లో కె దీపికా కీర్తి ద్వితీయస్థానంలో, త్రోబాల్‌లో ఎన్ లక్ష్మి ప్రసన్న, బి సమీక్ష, బి లక్ష్మి జ్యోత్స్న, కె ధనలక్ష్మి, బి నందిని, బి గీతిక, వై ప్రహర్ష, ఎల్ చాతుర్య, ఆర్ హేమ హర్షిణి, ఆర్ దీపికా కీర్తి, బి అక్షితవల్లి విజేతలుగా నిలిచారు.



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**